



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక







సంపుటి: 3 సంచిక: 358, పేజీలు - 08

సోమవారం, ఏప్రిల్ 15, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# రాజకీయాలకు ఫేక్ వైరస్

## - అరికట్టే వ్యవస్థే లేదా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత అత్యున్నత ప్రజాస్వామ్యం అని ఎందుకు అంటామంటే ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్ జరుగుతుందనే. భారత ప్రజాస్వామ్యానికి ఎన్ని రకాల అవలక్షణాలు ఉన్నా ప్రజల చైతన్యంతో ఎప్పటికప్పుడు మన గలుగుతూనే ఉంది. అయితే ఇప్పుడు అతి పెద్ద సవాల్ ఫేక్ న్యూస్ రూపంలో వస్తోంది. ఎన్నికలు వస్తే చాలు ఫేక్ న్యూస్ వెల్లువలా సోషల్ మీడియాలో వెల్లువెత్తుతోంది. ప్రముఖ సంస్థల పేర్లు వాడుకుని డీప్ ఫేక్ వీడియోలు చేయడం దగ్గర్నుంచి కొత్త కొత్త టెక్నాలజీని వాడుకుని ప్రజల్లో గందరగోళం గురి చేయడం వరకూ రాజకీయ పార్టీ దేన్నీ వదులుకోవడం లేదు. దీని వల్ల ఎన్నికలు ప్రభావితం అవుతున్నాయని తెలిసినా ఒక్కటంటే ఒక్క వ్యవస్థ కూడా చర్యలు తీసుకోలేకపోతోంది.

### ఎన్నికలను ప్రభావితం చేస్తున్న ఫేక్ న్యూస్

2020లో దుబ్బాక ఉపఎన్నిక జరిగింది. రేపు పోలింగ్ జరుగుతుందనగా కాంగ్రెస్ అభ్యర్థి బీఆర్ఎస్‌లో చేరిపోయారని ఓ ప్రముఖ చానల్ లో వచ్చిందన్నట్లుగా ఓ వీడియో వైరల్ చేశారు. అది ఫేక్ అని అందరికీ తెలిసే సరికి పోలింగ్ అయిపోయింది. నమ్మిన వారు చాలా మంది తమ ఓటింగ్ ప్రయారిటీ మార్చుకున్నారు. ఇది ఒక్క ఉదాహరణే ఎప్పుడు ఎక్కడ ఎన్నికలు జరిగినా లెక్కలేన్ని ఫేక్ పోస్టులు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. తాజాగా కేంద్ర ఇంటలిజెన్స్ బ్యూరో సర్వే అంటూ ఓ తెలుగు మీడియా చానల్ లో సర్వే వచ్చిందని వీడియో వైరల్ అయింది. అది డీప్ ఫేక్ వీడియోగా తేల్చి ఆ చానల్ సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రముఖ సంస్థలకు ఉన్న విశ్వసనీయతను ఇలా రాజకీయ పార్టీల సానుభూతిపరులు తమకు అనుకూలంగా మల్చుకునేందుకు ఏ మాత్రం ఆలోచించడం లేదు. తర్వాత ఎలాంటి పరిణామాలు చర్యలు ఉండవు కాబట్టి ఫేక్ అని తెలిసినా సరే ప్రజల్లోకి పంపుతున్నారు. దాన్ని నమ్మేవారు ఉంటారు. వాళ్లే టార్గెట్. రాజకీయ పార్టీలకు కావాల్సింది అదే. తాము ఏమీ చెప్పినా నమ్మేవారిని రాజకీయ పార్టీలు సృష్టించుకుంటున్నాయి.

### ఎన్నికల నిష్పాక్షికతకు సోషల్ మీడియా అతి పెద్ద ముప్పు

సోషల్ మీడియా ప్రజాస్వామ్యానికి పెను ముప్పుగా మారుతోంది. ఎలాంటి అథంటికేషన్ లేకుండా ఫేక్ న్యూస్ ప్రచారానికి ఇది ఆయుధంగా మారింది. సోషల్ మీడియా రూపం మారిపోతోంది. ఎన్నికల సమయంలో వివిధ రాజకీయ పార్టీల సోషల్ మీడియా సైన్యాలు తప్పుడు వార్తలు, మార్ఫింగ్ ఫోటోలు, నకిలీ వీడియో పోస్టులతో హల్ చల్ చేస్తున్నాయి. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పుడు ఇప్పుడు ఏపీలోని ప్రధాన రాజకీయ పార్టీల సోషల్ మీడియా వింగ్‌లు విశ్వరూపం చూపిస్తున్నాయి. ఒకరు చేసిన దానికి మరొకరు కౌంటర్ గా ఫేక్ పోస్టులు వైరల్ చేసుకుంటున్నారు. ఇటీవల ఇది పెరిగిపోయింది. సోషల్ మీడియాలోని ఫేస్ బుక్, వాట్సాప్, ఇతర ప్లాట్ ఫామ్స్ లో ప్రధాన ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులపైన, కార్యకర్తల పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, వ్యక్తిగత ఆరోపణలకు, దూషణలకు దిగుతూ తద్వారా సదరు రాజకీయ పార్టీల మధ్య ఉద్రిక్తతలను, ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్న సందర్భాలు కూడా పెరిగిపోతున్నాయి.

### ఎక్కువమంది ఏది నమ్మితే అదే నిజమన్నట్లుగా మారుతున్న రాజకీయం

నిజానికి సోషల్ మీడియా అనేది సమాచార వ్యాప్తికి అత్యంత సులభమైన, తక్కువ ఖర్చు మాధ్యమం. అయితే ఇదే అది పెద్ద సవాలుగా మారింది. ఫేక్ న్యూస్ పై దేశం, సమాజం మొత్తం సీరియస్‌గా ఆలోచించాలి. ఫేక్ న్యూస్ కోసం ప్రత్యేక అకౌంట్లను, వెబ్ సైట్లను సృష్టిస్తున్నారు. అనేక పత్రికలు కూడా ఫేక్ న్యూస్ వార్తలను ప్రచురిస్తున్నాయి. మిగతా రాష్ట్రాల్లో రాజకీయం వేరు ఏపీలో రాజకీయం వేరు. రేపే ఎన్నికలన్నంత హడావుడి ఫలితాలొచ్చిన తర్వాతి రోజు నుంచే ఉంటుంది. ఏ రాజకీయ పార్టీ కూడా విశ్రాంతి తీసుకోదు. ఆయా పార్టీల కార్యకర్తలూ అంతే. అయితే ఇక్కడ సమస్య అంతా రాజకీయ పార్టీల స్ట్రాటజీ వల్లనే వస్తోంది. తమకు వ్యతిరేకం అయినా ప్రత్యర్థి పార్టీపై అవాస్తవాలు చాలావేగంగా ప్రచారం చేసి ఎక్కువ మంది నమ్మేలా చేయగలిగితే చాలని అనుకుంటున్నాయి. ఇందు కోసం ఆన్ లైన్ టీముల్ని నియమించుకుంటున్నాయి. ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. స్పష్టంగా కనిపిస్తున్న విషయాలను కూడా వక్రీకరిస్తున్నారు. ఫలితంగా ప్రజలు కూడా అసలు నిజలేంటో అంచనా వేసులేకపోతున్నారు. తమ రాజకీయ అభిప్రాయాలకు అనుగుణంగా ఉన్న వార్తను నమ్మి సంతృప్తి పడుతున్నారు. కానీ వారికి అసలు నిజం తెలియడం లేదు. తెలిసిన నమ్మలేనంతగా రాజకీయ పార్టీలు ఆ విషయానికి మసిపూసి మారేడు కాయ చేస్తున్నాయి.

### ప్రమాదకరంగా మారిన డీప్ ఫేక్ టెక్నాలజీ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. తెలంగాణా ఎన్నికలు 2023కి ముందు, ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు కూడా ఈ టెక్నాలజీకి బలైపోయాడు. ప్రముఖ కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి డీప్ ఫేక్ వీడియో సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. సీఎం కేసీఆర్ రాజకీయ పార్టీ భారత రాష్ట్ర సమితి పై కాంగ్రెస్ సీనియర్ నాయకుడి డీప్‌ఫేక్ పరువు నష్టం కలిగించే, అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినట్లు ఇందులో చూపిస్తోంది. ఆయన మాత్రమే కాదు, డీప్‌ఫేక్‌లు ఈ ఎన్నికల సీజన్‌లో ఒక పోల్ ప్రాక్టీస్‌గా మారాయి. ఎక్కడ ఎన్నికలు జరిగినా ఇవి కామన్ గా మారుతున్నాయి.

### హెచ్చరికలు తప్ప ఏమీ చేయలేకపోతున్న వ్యవస్థలు

సోషల్ మీడియాలో ట్సప్ గ్రూపులలో ఇలాంటి వివాదాస్పద పోస్టింగులు చేస్తూ, వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ, రాజకీయ, వర్గ ఘర్షణలు లేవనెత్తుతూ పరపతికి భంగం కలిగేలా వ్యవహరిస్తుంటేవాట్సాప్ గ్రూపుల అడ్మిన్లను కూడా బాధ్యులను చేస్తామనిపోలీసులు హెచ్చరిస్తున్నారు.

తమ తమ గ్రూపులలో వివాదాస్పద పోస్టులను తొలగించాలని, పోస్ట్ చేసిన వ్యక్తులను హెచ్చరించి గ్రూపునుంచి తొలగించాలని, ఆ సమాచారాన్ని స్థానిక పోలీసులకు తెలియ చేయాలని, లేకపోతే సదరు వాట్సాప్ గ్రూపుల అడ్మిన్లను బాధ్యులను చేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. కానీ సమస్యకు పరిష్కారం ఇలాంటి హెచ్చరికలు కాదు మూలాల నుంచి సమస్యను పెకిలించాలి. సోషల్ మీడియాపై ఆంక్షలు విధిస్తే ఫ్రీడం ఆఫ్ స్పీచ్ కు సమస్యలు వస్తాయి. అలా అని ఇలా సోషల్ మీడియాను వదిలేస్తే ఫేక్ న్యూస్ తో జీవితాల్ని దేశాన్ని ఆగం చేస్తున్నారు. దీనికి పరిష్కారం కనిపెట్టాల్సి ఉంది.

# మోదీ గ్యారంటీ.. వికసిత్ భారత్

**- 14 అంశాలతో బీజేపీ ఎన్నికల మేనిఫేస్టో**

**- మోదీ గ్యారెంటీ పేరుతో హామీల రూపకల్పన**

**- 2047 నాటికి వికసిత్ భారత్ సాధన**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** 'సంకల్ప్ పత్ర' పేరులో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తన ఎన్నికల మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేసింది. మోదీ గ్యారెంటీ, 2047 నాటికి వికసిత భారత్ థీమ్‌తో దేశ ప్రగతి, యువత, మహిళలు, పేదలు, రైతులే ప్రధాన అజెండాగా ఈ మేనిఫెస్టోను రూపొందించింది. రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని 27 మంది సభ్యుల మేనిఫేస్టో కమిటీ 15 లక్షల మంది నుంచి సలహాలు, సూచనలు స్వీకరించింది. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా, అధునాతన

6లో ▶

# ఏపీలో రాళ్ల దాడులు

**- మొన్న జగన్‌పై - నిన్న పవన్, చంద్రబాబుపై**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరుసగా ముఖ్య రాజకీయ నాయకులపై రాళ్ల దాడులు జరుగుతున్నాయి. శనివారం రాత్రి ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై రాళ్ల దాడి జరిగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆదివారం సాయంత్రం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై తెనాలిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి రాసి విసిరాడు. అయితే, అది పక్కన పడింది. తాజాగా, తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడుపైనా రాళ్ల దాడి జరిగింది. విశాఖపట్నంలోని గాజువాకలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఓ దుండగుడు

6లో ▶

# జగన్ గాయనికి కుట్లు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. విజయవాడలో గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లు విసిరిన ఘటనలో ఆయన గాయపడ్డారు. ఈ ఉదంతం నేపథ్యంలో బస్సు యాత్రకు విరామం ఇచ్చారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా శనివారం సాయంత్రం ఆయన విజయవాడకు చేరుకున్న విషయం తెలిసిందే. చీకటి పడ్డాక వివేకానంద స్కూల్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆయనపై రాయి విసిరారు. ఈ ఘటన

6లో ▶

# ఇజ్రాయేల్‌పై ఇరాన్ దాడి

**- మిస్సైళ్లతో విరుచుకుపడుతోన్న ఇరాన్**

- పశ్చిమాసియాలో కమ్ముకుంటోన్న యుద్ధ మేఘాలు
- మరిన్ని దేశాలకు విస్తరిస్తోన్న హమాస్-ఇజ్రాయేల్ పోరు
- సిరియాలోని ఇరాన్ ఎంబసీపై దాడితో మరింత ఉద్రిక్తత



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** సిరియా రాజధాని డమాస్కస్‌లో తమ రాయబార కార్యాలయంపై ఇటీవల జరిగిన దాడి వెనుక ఇజ్రాయేల్ ఉందని బలంగా నమ్ముతున్న ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరికలు చేసిన విషయం తెలిసిందే. దాడులు తప్పవని హెచ్చరించిన ఇరాన్.. అన్నంతపని చేసింది. శనివారం

6లో ▶

# రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదు

**- కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి**

**- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో కేటీఆర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ భవన్‌లో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం మాట్లాడిన ఆయన బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టే బోధించు, సమీకరించు, పోరాడు అనే స్ఫూర్తితోనే లక్షలాది మందిని సమీకరిస్తూ 14 ఏళ్లపాటు తెలంగాణ పోరాటాన్ని కేసీఆర్ గారి నాయకత్వంలో కొనసాగించామన్నారు. రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదని అలా జరగాలంటే కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. 'ప్రజా పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో, అంబేద్కర్ ఆశయాల ఆలోచనల మేరకు పది సంవత్సరాలు మా ప్రభుత్వం పనిచేసింది. విద్యతోనే వికాసం వస్తుంది, వికాసంతోనే ప్రగతి వస్తుంది, ప్రగతితోనే సమానత్వం వస్తుంది అన్న ఆయన ఆలోచనతో 1022 గురుకులాలు పెట్టుకున్నాం. వీటినుంచి బయటకు వచ్చిన లక్షల పదిమంది భవిష్యత్తు తెలంగాణ పౌరులు ఈరోజు అనేక ఉన్నత విద్యాసంస్థల్లో చదువుతున్నారు. వీరందరూ జీవితంలో పైకి వచ్చినప్పుడు సమాజంలో అసమానతలు తొలగుతాయి.
ప్రపంచంలోనే అతిపెద్దదైన 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశాం. మేము ఏర్పాటు చేసింది విగ్రహం కాదు విప్లవం అనే మాటను కేసీఆర్ చెప్పారు. సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం కేసీఆర్ గారికే సాధ్యమైంది. బాబా సాహెబ్ అంబేద్కర్ అందరి మనిషి,

6లో ▶

# ప్రాంతీయ పార్టీల్లో కుటుంబాల ఆధిపత్యం

**- ఏపీలో ఫ్యామిలీ పాలిటిక్స్ హవా**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాజకీయాల్లో బలం , బలగాన్ని కుటుంబాల ద్వారానే కూడగట్టుకున్న నేతలు ఉన్నారు. ఇలాంటి నేతలు ఏపీలో కాస్త ఎక్కువగా ఉన్నారు ఒక్కో కుటుంబం నుంచి నలుగురు, ఐదుగురు పోటీ చేస్తున్నారు. విచిత్రం ఏమటంటే వేర్వేరు పార్టీల నుంచి పోటీ చేస్తున్న వారు కూడా ఉన్నారు. పార్టీలు చేతుల్లో ఉన్న కుటుంబాల సంగతి చెప్పాల్సిన పని లేదు.

### టీడీపీ అధినేత కుటుంబంలో ఐదుగురు పోటీ

కుటుంబానికి ఒక్కటే సీటు అని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు టిక్కెట్ల కసరత్తు సమయంలో ప్రకటించారు. కానీ ఈ నిబంధన అన్ని కుటుంబాలకు వర్తింప చేయలేదు. టిక్కెట్ ఇవ్వకూడదనుకున్నవారికి ఇవ్వడం కుదరని వారికే వర్తింప చేశారు. స్వయంగా చంద్రబాబు కుటుంబం నంచే పలువురు పోటీ చేస్తున్నారు. చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన కుమారుడు నారా లోకేష్ గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం, ఆయన బావమరిది, వియ్యంకుడు నందమూరి బాలకృష్ణ అనంతపురం జిల్లా హిందూపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. బాలకృష్ణ చిన్న అల్లుడు, ఎం భరత్ విశాఖపట్నం లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగుతున్నారు. నందమూరి, నారా కుటుంబాలతో బంధుత్వం ఉన్న దగ్గుబాటి పురందేశ్వరి

6లో ▶

# కవిత కోసం రామన్న ఢిల్లీ బాట

**- సీబీఐ ఆఫీస్ లో కేటీఆర్**

**- ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితకు సీబీఐ కస్టడీ**

**- ఈ నెల 15 వరకు కవితను విచారించనున్న సీబీఐ**

**- న్యాయవాది, కుటుంబ సభ్యులను కలిసేందుకు కవితకు కోర్టు అనుమతి**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కామ్‌లో విచారణ ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఆమె సోదరుడు తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ కలిశారు. ఈడీ కస్టడీలో ఉన్న కవితను సీబీఐ అధికారులు ఇటీవల అరెస్ట్ చేయడం తెలిసిందే. తమ కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కవితను సీబీఐ అధికారులు ఆదివారం రెండో రోజు ఢిల్లీలోని తమ కార్యాలయంలో సుదీర్ఘంగా విచారించారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు కవిత సీబీఐ విచారణ ముగిసింది. ప్రస్తుతం మూడు రోజుల సీబీఐ కస్టడీలో ఉన్న కవితను కలిసేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీకి వెళ్లారు. కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్సీ కవిత భర్త అనిల్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సీబీఐ

6లో ▶

## బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. 133వ జయంతి జైత్రయాత్ర



**మంథని (ప్రశ్న న్యూస్ )** పెద్దపెల్లి జిల్లా మంథని నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ జయంతికి వివిధ గ్రామాల నుండి వచ్చిన మాలలు అంబేద్కర్ను అడుగడుగున స్మరించుకుంటూ రాజ్యాంగాన్ని



రక్షించాలంటూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని, అంబేద్కర్ ఆలోచన విధానం వర్ధిల్లాలి అంబేద్కర్ ఆశయ సాధనలో అందరూ కలిసికట్టుగా ఐకమత్యంతో ఉండాలని నినాదించుకుంటూ అంబేద్కర్ ప్రపంచ మేధావని ఐక్యరాజ్యసమితి కొనియాడుతున్న తరుణంలో కొంతమంది స్వార్థ రాజకీయాల కోసం బాబా సాహెబ్ రచించిన రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారు, ఇలాంటి అపహస్య సొకబారు రాజకీయాలు చేస్తే మాలలు తగిన బుద్ధి చెబుతారు. మంథని సబ్ రిజిస్టర్ ఆఫీస్ దగ్గరలోని అంబేద్కర్ మాల కమ్యూనిటీ హాల్ నుండి ఊరేగింపుగా బయలుదేరి వివిధ రోడ్డు మార్గం కూడలలో అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం సాధిద్దాం. ఆయన ఆలోచనలను కొనసాగిద్దాం కొనసాగిద్దాం అంటూ దిక్కులు పిక్కటిల్లేటట్లుగా ఊరేగింపుగా మాలలందరూ అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి బాబాసాహెబ్అంబేద్కర్ అన్ని కులాలవాడని అందరి కోసం రాజ్యాంగం రాశాడని ఒక మాల,మాదిగలకే రాజ్యాంగం రాయలేదని భారతదేశంలో నివసించే అన్ని కులాల వారి కోసం రాజ్యాంగం రాశాడని మాలలు తెలియజేశారు భారత రాజ్యాంగంలోని పార్లమెంటరీ వ్యవస్థలో ఓటు అనే అమూల్యమైన ఆయుధాన్నిచ్చిన గొప్ప వ్యక్తి ప్రపంచ మేధావి అని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అత్యున్నత మేధావి అని ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాల వేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరిపినారు ఈ కార్యక్రమంలో నూకల బానయ్య ఐ ఆర్ వి రాజు, జంజర్ల రాజు, అప్పాల పోచమల్లు, బడికెళ్ళ లింగయ్య, ఎరుకల మధు, దాసరి గట్టయ్య., కారె%శీ%గల సుధాకర్, ఇల్లుటం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి వాడు అంబేద్కర్

**- అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు అంబేద్కర్**

**- అంబేద్కర్ గురించి మాట్లాడుకోవడం అనేది మన అదృష్టం తో పాటు అది ఆయన గొప్పతనం**

**- అంబేద్కర్ 133 వ జయంతి**



**ఓల్డ్ బోయిన్పల్లి (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గంలో పలు ఏరియాలలో అంబేద్కర్ విగ్రహాల వద్ద ఘనమైన నివాళులర్పించిన అర్పించిన కుకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచాడని ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కట్టుబడి ఉండాలని అన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే తెలంగాణ రాష్ట్రానికి జవజీవం పోసిందని గుర్తు చేసుకున్నారు. ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుందని అన్నారు. దళితుల అభ్యున్నతిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీల సమగ్రాభివృద్ధికి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు. నరేందర్ గౌడ్ ఎక్స్ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ రావు .యాదగిరి నర్సింగ్ రావు , చందు యాదవ్. .రాజు యాదవ్.క్రే జంగయ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు ద్వారా బహుజనులు రాజ్యాధికారాన్ని సాధించుకోవాలి



**ఓయూ(ప్రశ్న న్యూస్)** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులను అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతు 100 సంవత్సరాల క్రితమే అంటరానితనాన్ని ఎదిరించి తను విద్యను నేర్చుకొని,సమాజమే తన కుటుంబంగా భావించి బహుజన వర్గాలకు హక్కులను సాధించిన పెట్టిన గొప్ప యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని బొల్లెపల్లి స్వామి గౌడ్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని పోరాటాన్ని పాఠ్యాంశాలలో చేర్చి, అదేవిధంగా తెలంగాణలో ఉన్న 33 జిల్లాలలో ఏదో ఒక జిల్లాకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జిల్లాగా నామకరణం చేయాలని బొల్లెపల్లి స్వామి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ స్కాలర్స్ రాజేందర్ ,ఆనంద్, రాము , కెంచె రమేష్ ,లింగాల మహేష్ ,బద్రి, రవీందర్ , వినోద్, రాజశేఖర్ ,పవన్, సంతోష్, కిరణ్, గణేష్, జయంత్, వెంకటేష్, నవీన్,ప్రవీణ్ ,కిషోర్, శివ, రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేది ఎవరు





**మంథని (ప్రశ్న న్యూస్ )** మంథని రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజా పంపిణీ బియ్యం యాదృచ్ఛికంగా కొనసాగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. రేషన్ డీలర్లు పేద ప్రజల బియ్యాన్ని దోచుక తింటుంటే అడ్డుకట్ట వేసే నాధుడే కరువైనాడు. పిడిఎస్ దొంగ బియ్యం రవాణా ప్రభుత్వ అధికారుల కనుసన్నలో జరుగుతుందా రేషన్ డీలర్లు అధికారులకు మామూలు చెల్లిస్తున్నారా పేద ప్రజలకు అంతుపట్టడం లేదు దీనిని అరికట్టడానికి పేద ప్రజలే చర్యలు తీసుకున్నట్లయితే మరి అధికారులు ఎందుకు ఉన్నట్లు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజా పాలనలో బియ్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలని మంథని ఆర్డీవో, ఎమ్మార్వో జిల్లా సివిల్ సప్లై అధికారులు ఇకనైనా స్పందించి అక్రమ రవాణాను అరికట్టాలని పేద ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే డబ్బుతో జీతాలు తీసుకుంటూ పేద ప్రజల జీవితాలు ఆగమవుతుంటే ఏం చేస్తున్నారు అని ప్రజలు ముక్తకంఠముతో అడుగుతున్నారు .

## ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పుట్ట మధు ఘనంగా జయంతి వేడుకలు



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని నియోజకవర్గ పరిధిలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి జెడ్పీ చైర్మన్ పూలమాల అలంకరణలతో పూలమాల వేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికే రాజకీయ వ్యవస్థను సృష్టించిన మహోన్నత శక్తిగా దళిత బహుజనులతో పాటు అన్ని కులాల వారికి అన్ని రాజకీయ ఫలాల అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఇంటింటికి తీసుకెళ్లాలని జయంతి సందర్భంగా పుట్ట మధు కొనియాడారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో సందర్భంగా నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు.

**చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్తామని రాష్ట ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.**



**మంథని (ప్రశ్న న్యూస్)** పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు సిద్దు జిల్లా శ్రీధర్ బాబు మంథని చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల్లో వారి ప్రావిణ్యతను పెంచడం కోసం ప్రత్యేకంగా నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఎన్నికల నియమావళి అనుసరించి ఆలస్యం జరుగుతున్నదని అన్నారు. హైదరాబాద్ నుండి ప్రతి నియోజకవర్గంలో కోచింగ్ సెంటర్లకు వీడియోలు, ఆడియోల ద్వారా కోచింగ్ ప్రక్రియను ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నామన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరున విద్యను అందించాలనే ఆలోచన మేరకు ఈ నాలెడ్జ్ సెంటర్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు.కొన్ని పార్టీలు రాజ్యాంగాన్ని వారికి అనుగుణంగా మార్చాలనే ఆలోచన చేస్తున్నాయన్నారు.

గత పది సంవత్సరాలపాటు అంబేద్కర్ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవస్థను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.రాజ్యాంగ స్ఫూర్తితో,అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ పిలుపుమేరకు ఈ రాష్ట్రంలో నవసమాజం, సమానత్వంతో పరిపాలనలో పూర్తిస్థాయిలో ముందుకు వెళ్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమాదేవి, మంథని ఎంపీపీ కొండ శంకర్, వడ్నాల శ్రీనివాస్, నూకల బానయ్య, మంథని సత్యం, బూడిది శంకర్, బండారి ప్రసాద్, ప్రజాప్రతినిధులు మండల నాయకులు, అని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## చేర్లగూడెం గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను కంది మండలం చెర్లగూడెం గ్రామంలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ కార్యదర్శి భూమయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఈ సమాజానికి చేసిన సేవలను కొని ఆడుతూ ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల వలనే దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నామనీ ఈ రాజ్యాంగమే లేకపోతే మన బతుకులు మారేవి కావన్నారు. సింబల్ ఆఫ్ ఈక్వాలిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందుకే ప్రపంచంలో ఏ ఒక్కరికి దక్కని గౌరవం అంబేద్కర్ సొంతమని అందుకే ఆయన అందరివాడు అయ్యాడని అన్నారు. రాజ్యాంగం పరిరక్షణ కోసం పని చేయాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు విష్ణు, మధు కృష్ణ, శ్రీకాంత్, సాయికుమార్, బందయ్య, మహేందర్,కమ్ము ,అనిల్ కుమార్, నరసింహ, సుదాం,రమేష్,మచ్చేందర్, కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మాదాపూర్ డివిజన్ పరిధిలోని రాజా రామ్ కాలనీ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రఘునాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, చలివేంద్రంను ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం అని, చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడుతాయని బాటసారులు, వాహనదారుల దాహాన్ని తీరుస్తాయి అని, ప్రజలందరూ ఉపయోగించుకోవాలని అన్నారు.ఈసందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకుడు రఘునాథ్ ను ప్రత్యేకంగా ఎమ్మెల్యే గాంధీ అభినందించారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాలా హరీష్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్ బల్లా, నరేందర్, మహేష్, రమేష్,ముకేందర్, దీపక్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరు వాడ రాజ్యాంగ పితామహుడి జయంతి ఉత్సవాలు





**నందిగామ(ప్రశ్న న్యూస్)** షాద్ నగర్ నియోజక వర్గం నందిగామ మండల కేంద్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన బెంగుళూర్ టీంకి మొదటి బహుమతి, అలాగే చెన్నై టీంకు రెండవ బహుమతి ప్రధానం చేసారు.

ఈ సందర్భంగా నిర్వహించన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు ఆయన గొప్ప మానవతా విలువలు కలిగిన వ్యక్తి అని, అనాడు బడుగు బలహీన వర్గాలను చిన్న చూపు చూసేవారని ,తను కూడా చిన్న తనంలో ఎన్నో బాధలు పడ్డాడని, ఆనాడు విద్య మరియు ఉద్యోగ అవకాశాలు కూడా తక్కువని ,స్వతంత్ర దేశంలో సమసమాజం నిర్మాణం కోసం ప్రతి వ్యక్తికి అన్ని రకాల ప్రయోజనాలు అందాలనే కలతో , ఎన్నో దేశాలను తిరిగి అక్కడి రాజ్యాంగాన్ని నిశితంగా పరిశీలించి మన దేశానికి చక్కని రాజ్యాంగ నిర్మాణానికి కృషి చేసి, ప్రతి ఒక్క వర్గం అభివృద్ధి చెందేలా చేసి, మనందరి మనసుల్లో చెరగని చిరునవ్వుల ఎప్పటికీ శాశ్వతంగా నిలచిపోయారని, వారి రాజ్యాంగ రూపకల్పన వల్లనే నేడు ఎంతో మంది ఉచిత విద్య ,ఉద్యోగం అలాగే మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారియొక్క గొప్పతనాన్ని కొనియాడారు.

# అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం
## : మాజీ మంత్రి కృష్ణ యాదవ్



**అంబర్ పేట (ప్రశ్న న్యూస్)**అంబర్ పేట శ్రీరమణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బిఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ మంత్రి సి. కృష్ణ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ అట్టడుగు పేద వర్గాల ప్రజల తరపున న్యాయవాదిగా ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా, భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప మేధావి అంబేద్కర్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు.అంబేద్కర్ దేశానికి అందించిన విలువైన సేవలను తెలుసుకొని ఆయన అడుగుజాడల్లో నడిచి వారి ఆశలను సాధించాలని, ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ గౌతమ్ రావు, అజయ్ కుమార్, యశ్వంత్, ఈఎస్. ధనంజయ, నరేందర్, శివ, కృష్ణ ముదిరాజ్, ప్రవీణ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం: బోసాని పవన్ కుమార్



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పై బిఆర్ఎస్ జెండాను ఎగరవేస్తామని ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోసాని పవన్ కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో ఎలా గెలిపించుకున్నావో, అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డి ని కూడా కార్యకర్తలు, నాయకులు, అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పనిచేసి పార్టీ ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ, పార్టీ విజయానికి సహకరించాలని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వము ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలను కాదు కదా ప్రజలకు మేలు చేసిన దాఖలాలు ఎక్కడా లేవని, ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, భారీ మెజార్టీతో రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పై నాయకుడి పై ఉన్నదని, కళ్యాణ లక్ష్మి పథకంలో రూ లక్ష తో పాటు తులం బంగారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు తులం బంగారం యాడపోయిందని ఈ సందర్భంగా బోసాని పవన్ కుమార్ అన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి



**సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్)** అంబేత్కర్ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. దళిత చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ బృందం హైదరాబాద్ జిల్లా పరిధిలో ట్యాంక్ బండ్ పై ఉన్న అంబేత్కర్ విగ్రహ%శీ% కు పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ మాట్లాడుతూ డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ చేసిన సేవలు సమాజం ఎప్పుడు మరవదని అన్నారు.ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ,పేద వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రవి,అభి, జయరాజ్, సాయి, మధుకర్, సందీప్ అబ్దుల్ భాయ్, నవీన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు అమోఘం
## – టీపీసీసీ కేకే చైర్మన్ కౌశల్ సమీర్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** బడుగు, బలహీనవర్గాల ఆశా జ్యోతి పేదల పక్షాన నిలబడి ఎన్నో త్యాగాలను చేసిన మహానుభావుడు అందరివాడు అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ పీసీసీ కేకే సీ చైర్మన్ కౌశల్ సమీర్ అన్నారు.ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని ఏంఏ నగర్ లో స్థానిక కాంగ్రెస్ నాయకులు బచ్చలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబ సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రూపశిల్పి, బహు భాషా కోవిదుడు, విద్యార్థికుడు, డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ దేశానికి మొదటి న్యాయ శాఖ మంత్రిగా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ను స్థాపించడంలో ఎంతో కృషి చేశారన్నారు. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి ఎన్నో సేవలను అందించారన్నారు. ప్రపంచంలోనే భిన్నత్వంలో ఏకత్వంలా నేడు భారతదేశం ప్రజాస్వామికంగా కొనసాగు ఎందుకు ఆయన కృషికరమన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నాటి దూరదృష్టం రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ను పొందుపరిచి చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఆవశ్యకతను వివరించారన్నారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు అమోఘం అని కొనియాడారు. కార్మిక,పేదల, మహిళల హక్కుల కోసం ఎన్నో చట్టాలను రాజ్యాంగంలో పొందుపరిచి వారి హక్కులను కాపాడారన్నారు. ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేపం కోసం అహర్నిశలు కృషిచేసి అందరివాడిల చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అందరికీ వడ్డించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇస్మాయిల్, సంతోష్, చిన్నా, తిరుపతి ,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికల జోరు

- శేరిలింగంపల్లి నియోజకవర్గన్ని అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలబెడుతా
- కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వానికి ఆకర్షితులై బిజెపి, బీఆర్ఎస్ పార్టీల నాయకులు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హాఫీజ్ పెట్ డివిజన్ ప్రాజెయ్ సిటీ నుండి బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు కొడాలి శ్రీధర్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ కూడా మాట్లాడుతూ తెలంగాణలోని ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి ఇతర పార్టీల నేతలు చేరుతున్నారని భవిష్యత్తులో వారిని కాంగ్రెస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆయన తెలిపారు .ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా కష్టపడి పార్టీకి, అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీరేందర్ గౌడ్, మన్నెపల్లి సాంబశివరావు, కట్ట శేఖర్ రెడ్డి, ఆశీలశివ కుమార్, రాంబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ దాసి నాగరాజు



**కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్)** భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం నిజాంపేట్లోని రెడ్డి అవెన్యూ కమ్యూనిటీ హాల్లో స్థానిక బీజేపీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిథి, డాక్టర్ దాసి నాగరాజు కార్యకర్తలతో కలిసి పాల్గొని అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం



ప్రపంచ దేశాల మన్ననలను పొందిందని, దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ బాల్యం నుండే ఎన్నో అవమానాలు, వివక్షలు భరించినప్పటికీ మొక్కవోని ధైర్యంతో ఉన్నత విద్యను అభ్యసించి చివరకు దేశం గర్వించే స్థాయిలో భారతదేశానికి రాజ్యాంగం రచించి ప్రపంచ స్థాయిలో ఖ్యాతి పొందారని డాక్టర్ దాసి నాగరాజు పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు సులోచన, సుమన్రావు, భిక్షపతి, సైదులు, కొంకి రాము, మదన్, శేషారావు తదితరులు పాల్గొన్నారు.

### కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిజాంపేట్లోని బస్టాప్ సమీపంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన చేతుల మీదుగా పేదలకు స్వయంగా సుమారు 150 మందికి అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ శక్తికేంద్రం ఇంఛార్జ్ శ్రీనివాసులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిథులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న..
## - కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళీ యాదవ్



**కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్)** దళితుల, అణగారిన వర్గాల ప్రజల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ గ్రామంలో, ఇందిరమ్మ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మురళీ యాదవ్లు విచ్చేసి అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం, పట్టుదల ఉంటే ఎన్ని అడ్డంకులు ఎదురైనా గమ్యాన్ని చేరుకోగలమనే తాత్వికతకు అంబేద్కర్ జీవితం నిదర్శనం అన్నారు. ఆయన కృషితోనే అణగారిన వర్గాల అభివృద్ధి జరిగిందన్నారు. దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ బాల్యం నుండే ఎన్నో అవమానాలకు, వివక్షలకు ఓర్చుకుని ఉన్నత చదువులు చదివి దేశం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ దేశాల మన్ననలు పొందాడన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జై భీం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం సుభిక్షంగా ఉండాలంటే మళ్లీ మోడీ ప్రభుత్వం రావాలి
## - ఈటెల జమున రాజేందర్



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** భారతదేశం అన్నిరంగాల్లో సుభిక్షంగా ఉండాలంటే కేంద్రంలో మళ్లీ ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం రావాలని మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ ఎంపీ



అభ్యర్థి ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమున అన్నారు. "ఫోరమ్ టు ఇంప్రూవ్ థింగ్స్(ఫిట్)–కుత్బుల్లాపూర్" సంస్థ ఆధ్వర్యంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ మల్టీపర్పస్ హాల్లో శనివారం రాత్రి మేధావులు, వృత్తి వ్యాపార నిపుణులతో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఈటెల జమున ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం కోసం, దేశ రక్షణ, ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపరచడం కోసం ఈసారి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి 400 పైచిలుకు పార్లమెంట్ సీట్లను మనందరం గెలిపించి ఇవ్వాలని పిలుపునిచ్చారు. త్వరలో జరుగబోయే ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీగా ఈటల రాజేందర్ను భారీ మెజారిటీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలందరూ మోడీ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని, తప్పకుండా ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ మోడీ ప్రభుత్వానికే పట్టం కడుతారని అన్నారు. ఈ సమావేశంలో అతిథులుగా సుధాకర్ గాందే, డాక్టర్ మల్లారెడ్డి, సురేశ్ కొచ్చాటిల్, వెలగా శ్రీనివాస్ విచ్చేయగా డాక్టర్ ఎమ్ఆర్ఎస్ రాజు, అల్వాల దేవేందర్ రెడ్డి, బుద్దే శ్రీనివాస్, వృత్తి, వ్యాపార నిపుణులు తదితర 'ఫిట్ కుత్బుల్లాపూర్' కోర్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయం
## -గూడూరు అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు




**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయమని గూడూరు అర్బన్ మండల అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ మున్సిపాలిటీ బిల్డింగ్స్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి గూడూర్ టౌన్ బిజెపి అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అర్బన్ మండల అధ్యక్షులు మాట్లాడుతూభారత జాతికి దిక్సూచికగా నిలిచి, కోట్లాదిమంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత, పాలనా దక్షుడు, అపర మేధావి, ఆర్థిక నిపుణుడు, అణగారిన జాతులకు వెలుగు తెచ్చిన వేగుచుక్క డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి బడుగు బలహీన వర్గాలు, దళితులకు ఎంతోమందికి రాజకీయ ప్రాధాన్యం కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయాలు చిరస్మరణీయమన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు, జిల్లా కార్యదర్శి బిందు మహేశ్వర్ రెడ్డి, టౌన్ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, రాష్ట్ర యువమోర్చా అధికార ప్రతినిధి మనోజ్ కుమార్, నియోజకవర్గ కో కన్వీనర్ నరేంద్ర, టౌన్ ఉపాధ్యక్షులు. ఐ సురేష్ బాబు, జి వి నాయుడు, మైనారిటీ మోర్చా అధ్యక్షులు.ఎస్కే మీరా సాహెబ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు.. కటికల సురేష్, మధిర సునీల్ కుమార్, టౌన్ కార్యదర్శులు కే భార్గవ్, గుంజి ప్రేమ సుందర్, వై చిట్టి, టౌన్ యువ మోర్చా అధ్యక్షులు శంకర్ పాల్గొన్నారు.


# లైన్ మెన్ గంగాదాస్ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం
## – దమ్మనపేట్ శివారులో విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి



**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల పరిధిలోని దమ్మన్నపేట శివారులో వ్యవసాయ భూమికి చెందిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ దగ్గర షాక్ తగిలి ,అక్కడికక్కడే ఆవు మృతి చెందింది. ఈ సందర్భంగా బాధితుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ ఎన్నిసార్లు చెప్పినా లైన్మెన్ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ఆయన అన్నారు. పాప అక్కడే ఉన్న ఆవు దగ్గరికి పరిగెత్తడంతో పంట పొలాల దగ్గర ఉన్న వాళ్లు వెళ్లకుండా ఆపారు, ప్రమాదం నుండి కాపాడారని ఆయన అన్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన జరిగిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. లైన్మెన్ గంగదాసు కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా అందుబాటులోకి రాదని ఆయన అన్నారు. ఆవు చనిపోయిన తరువాత కూడా ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ సరాపార నిలిపివేయడానికి రెండు గంటల సమయం పట్టిందని ఆయన అన్నారు. ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పాప పెట్టిన కేకలకు పక్కన ఉన్న రైతులు చూసి, అటువైపు వెళ్ళకుండా నిలిపివేశారాణి ఆయన వాపోయారు.

# పాకిస్థాన్‌లోని శక్తిపీఠం
# హింగ్లాజ్ దేవీ ఆలయం

పురాణ గాథలు, ఆచారాల పరంగా లయకారకుడైన పరమ శివుడి అర్ధాంగి పార్వతిదేవిని ఆరాధించే ఆలయాలు ఉన్న మహిమాన్విత ప్రదేశాలను శక్తి పీఠాలుగా పేర్కొంటారు. అసలు శక్తి పీఠాలు ఎన్ని? మనదేశంలో చాలామందికి తెలిసిన శక్తి పీఠాలు 18. అయితే, 'ప్రాణేశ్వరీ ప్రాణధాత్రీ పంచాశత్పీఠరూపిణీ' అని లలితా సహస్రనామావళి 51శక్తి పీఠాలు ఉన్నట్లు చెబుతోంది. పురాణ గ్రంథాలను పరిశీలిస్తే, 108 శక్తి పీఠాలు ఉన్నట్లు తెలియజేస్తున్నాయి. కాళీ పురాణంలో 18 శక్తి పీఠాల గురించి చెబితే, దేవీ భాగవతంలో 66 శక్తి పీఠాలు ఉన్నట్లు చెప్పారు. శక్తి పీఠాలను అర్థం చేసుకోవడానికి పురాణ ప్రాతిపదిక కొంత మేరకు





ఉపయోగపడితే, ఉపాసన పరమైన శాస్త్రం మరికొంత ఉంటుంది. యోగశాస్త్రంలోనూ, మంత్రశాస్త్రంలోనూ ఈ శక్తి పీఠాల ప్రస్తావనం ఉంది. చైతన్యానికి ఆవాసం మానవ దేహం. 51 శక్తులు మన శరీరంలో అంతర్లీనమై ఈ దేహాన్ని నడిపిస్తున్నాయని చెబుతారు. కళ్లు, చెవులు, పాదాలు, చేతులు ఇలా ప్రతిది ఒక శక్తికి ప్రతీక. అవన్నీ కలిసిన దేహమే శక్తి రూపం.

లంకాయాం శంకరీదేవీ, కామాక్షీ కాంచికాపురే
ప్రద్యుమ్నే శృంగళాదేవీ, చాముండీ క్రౌంచపట్టణే
అలంపురే జోగులాంబా, శ్రీశైలే భ్రమరాంబికా
కొల్హాపురే మహాలక్ష్మీ, మాహుర్యే ఏకవీరికా
ఉజ్జయిన్యాం మహాకాళీ, పీఠిక్యాం పురుహూతికా
ఓఢ్యాయాం గిరిజాదేవి, మాణిక్యా దక్షవాటికే
హరిక్షేత్రే కామరూపా, ప్రయాగే మాధవేశ్వరీ
జ్వాలాయాం వైష్ణవీదేవీ, గయా మాంగళ్యగౌరికా
వారాణస్యాం విశాలాక్షీ, కాష్మీరేషు సరస్వతీ
అష్టాదశ సుపీఠాని యోగినామపి దుర్లభమ్
సాయంకాలే పఠేన్నిత్యం, సర్వశత్రువినాశనమ్
సర్వరోగహరం దివ్యం సర్వ సంపత్కరం శుభమ్





ఇలా దేశంలోని అష్టాదశ శక్తి పీఠాల గురించి మనకు ఈ శ్లోకం తెలియజేస్తుంది. అయితే, 51 శక్తి పీఠాల గురించి ప్రస్తావన వచ్చినప్పుడు అందులో తప్పకుండా ఉండే శక్తి పీఠం హింగ్లాజ్ దేవి. ప్రస్తుత పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ రాష్ట్రంలో ఉందీ శక్తి పీఠం. పాకిస్థానీయులు ఈ ఆలయాన్ని నానీ మందిరంగా పిలుస్తారు.

**ఇది పురాణగాథ :** దక్ష ప్రజాపతి కుమార్తె సతీదేవి (దాక్షాయణి). కైలాస పర్వతంపై నిత్యం ధ్యానంలో ఉండే పరమశివుడిని చూసి మోహిస్తుంది. ఆ లయకారుడినే తన ప్రాణనాథుడిగా భావిస్తుంది. తండ్రి మాటను కాదని, దేవదేవుడిని వివాహమాడుతుంది. తన నిర్ణయానికి విరుద్ధంగా శివుడిని పరిణయమాడటం ఇష్టం లేని దక్షుడు కోపంతో బృహస్పతియాగాన్ని తలపెడతాడు. దేవతలందరినీ ఆహ్వానిస్తాడు కానీ, తన కుమార్తె సతీదేవి, అల్లుడు పరమేశ్వరుడిని మాత్రం పిలవడు. తండ్రి యాగానికి వెళ్తానని సతీదేవి బయలుదేరుతుంది. పిలుపు రాకుండా వెళ్లడం శ్రేయస్కరం కాదని, శివుడు వారించినా, 'పుట్టింటి వారు ప్రత్యేకంగా పిలవాలా ఏంటీ' అని ప్రమధగణాలను వెంటబెట్టుకుని యాగానికి వెళ్తుంది. అక్కడ అందరి ముందు శివుడిని దక్షుడు అవమానిస్తాడు. శివనింద సహించలేక సతీదేవి యోగాగ్నిలో భస్మమైపోతుంది. సతీదేవి మరణ వార్త విన్న శివుడు ఆగ్రహంతో ఊగిపోతాడు. ప్రమధ గణాలతో కలిసి శివ తాండవం చేస్తూ దక్షయగ్నాన్ని భగ్నం చేస్తాడు. కానీ, సతీ వియోగ దుఃఖంతో ఆమె మృత శరీరాన్ని అంటిపెట్టుకుని జగద్రక్షణ కార్యాన్ని మానేస్తాడు. దీంతో దేవతలు వెళ్లి, విష్ణుమూర్తికి మొరపెట్టుకుంటారు. దేవతల ప్రార్థన మన్నించిన శ్రీమహావిష్ణువు తన సుదర్శన చక్రంతో సతీదేవి దేహాన్ని ఖండాలుగా చేసి, శివుడి కర్తవ్యాన్ని గుర్తు చేస్తాడు. సతీదేవి శరీర భాగాలు పడిన ప్రదేశాలనే శక్తి పీఠాలుగా భక్తులకు, ముఖ్యంగా తంత్ర సాధకులకు ఆరాధన క్షేత్రాలు అయ్యాయి. వాటిలో శిరో భాగం(బ్రహ్మ రంధ్రం' హింగోళమనే ప్రదేశంలో పడింది. అదే ఇప్పుడు పాకిస్థాన్‌లో ఉన్న శక్తి పీఠం హింగ్లాజ్ దేవి ఆలయం. ప్రతి శక్తి పీఠంలోను దాక్షాయణీ మాత భైరవుని (శివుని) తోడుగా దర్శనమిస్తుంది. మరొక స్థల పురాణం ప్రకారం త్రేతాయుగంలో విచిత్రుడు అనే సూర్యవంశానికి చెందిన క్షత్రియ రాజుకు హింగోళుడు, సుందరుడు అనే కుమారులు పుడతారు. వీరు ప్రజలను, రుషులను పీడించి హింసిస్తుంటారు. ఆ రాకుమారుల బారి నుంచి తమను రక్షించవలసిందిగా ప్రజలు శివుడిని ప్రార్థిస్తారు. శివుని ఆజ్ఞానుసారం గణపతి సుందరుడిని సంహరిస్తాడు. దాంతో రెచ్చిపోయిన హింగోళుడు మరింత విజృంభించి ప్రజలను కష్టాలకు గురిచేస్తాడు. బెంబేలెత్తిన ప్రజలు పరాశక్తిని ఆశ్రయిస్తారు. శక్తి అతడిని వెంటాడుతూ ఈ గుహలలో తన త్రిశూలంతో సంహరిస్తుంది. చనిపోయే ముందు హింగోళునికి ఇచ్చిన వరం ప్రకారం ఆ ప్రాంతంలో కొలువై అతడి పేరుతో హింగుళాదేవిగా ప్రసిద్ధి చెందింది.

మరో ఇతిహాసం ప్రకారం పరశురాముడు క్షత్రియ సంహారం చేస్తున్నప్పుడు 12 మంది క్షత్రియులకు బ్రాహ్మణ వేషం వేసి పరశు రాముడి బారి నుంచి కాపాడతారు. ఆ క్షత్రియుల సంతతి తరువాతి కాలంలో బ్రహ్మ క్షత్రియులుగా పిలువబడుతున్నారు. ఈ బ్రహ్మక్షత్రియుల కులదేవత హింగుళాదేవి. మరో కథనం ప్రకారం దధీచి మహర్షి రత్నసేనుడు అనే సింధుదేశ రాజును పరశురాముడి బారి నుంచి రక్షించడానికి ఆశ్రయమిస్తాడు. దధీచి ఆశ్రమంలో లేని సమయం చూసి పరశురాముడు రత్నసేనుడిని సంహరిస్తాడు. రత్నసేనుడి కుమారులను బ్రాహ్మణ వటువులుగా భావించి వదిలివేస్తాడు. వారిలో జయసేనుడు సింధు రాజ్యానికి వెళ్లి పరిపాలన కొనసాగించాడు. పరశురాముడు అతడిని మట్టుపెట్టడానికి వచ్చినప్పుడు దధీచి మహర్షి ప్రసాదించిన హింగుళా దేవీ మంత్ర ప్రభావంతో కాపాడబడతాడు. ఈ దేవి జయసేనుడిని కాపాడటమే కాక పరశురాముని క్షత్రియవధను నిలిపివేయమని ఆజ్ఞాపిస్తుంది. ఇక రామాయణం ప్రకారం, రావణ వధ తర్వాత రాముడు బ్రహ్మ హత్యదోష నివారణ కోసం హింగ్లాజ్ దేవిని సందర్శించాడని చెబుతారు.

**ఎక్కడ ఉంది :** భారత స్వాతంత్ర్యానంతరం ముస్లిం మెజార్టీ ఉన్న ప్రాంతంగా పాకిస్థాన్ ప్రత్యేక దేశంగా ఆవిర్భవించింది. అయితే, వేదకాలం నుంచి ఆ ప్రాంతమంతా భారత దేశంలో అంతర్భాగం. అక్కడ కూడా వింధ్యావంతం దేదీవ్యమానంగా వెలిగింది. ఎన్నో హిందూ ఆలయాలు అక్కడ ఉన్నాయి.



అయితే, ఇప్పుడు ఆ దేశం మొత్తం జనాభాలో హిందూ జనాభా 1.5శాతం మాత్రమే. దేశ విభజన తర్వాత చాలా తక్కువ మంది మాత్రమే అక్కడ ఉండిపోయారు. అయినా, ఇప్పటికీ పలు హిందూ ఆలయాలు పాకిస్థాన్‌లో ఉన్నాయి. వాటిలో హింగ్లాజ్ దేవి ఆలయం ఒకటి. హింగ్లాజ్ దేవిని ముస్లింలు బీబీ నానీగా పిలుస్తారు. పలువురు ముస్లింలు హింగ్లాజ్ దేవిని పూజిస్తారు కూడా. పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ తూర్పు ప్రాంతానికి పశ్చిమ ప్రాంతానికి మధ్యలో హింగ్లాజ్ దేవి ఆలయం ఉంది. కరాచీ నుంచి 250కి.మీ. ప్రయాణించాల్సి ఉంటుంది. రోడ్డు మార్గం ద్వారానే ఆలయానికి చేరుకోవాలి.

**వసంత కాలంలో జాతర :** ఏటా ఏప్రిల్ మాసంలో నాలుగు రోజులపాటు ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆ సమయంలో సాధువులు, హఠయోగులు హింగ్లాజ్ దేవిని కొలుస్తారు. అనేక మంది భక్తులు ఉత్సవాల సందర్భంగా ఈ దేవతను కొలిచి మొక్కు బడులు చెల్లించుకుంటారు. స్థానిక ముస్లింలు ఈ ఉత్సవాలను నానీకీ హజ్ అని పిలుస్తారు. హింగ్లాజ్ దేవి ఉత్సవాలు జరిగే సమయంలో భక్తులు పాదయాత్రగా వెళతారు. ఎందుకంటే ఎడారి ప్రాంతాన్ని తలపించే ఆ రహదారి గుండా వెళ్తే అక్కడ వీచే వేడి గాలులు శరీరాన్ని తాకి చేసిన పాపాలను పోగొడతాయని వారి నమ్మకం. అలా పవిత్రమైన దేహంతో అమ్మవారిని దర్శించుకుంటే మంచి జరుగుతుందని భావిస్తారు. ఒకప్పుడు కేవలం కాలినడకన మాత్రమే అక్కడకు వెళ్లాల్సి వచ్చేది. ఆ తర్వాత ఒంటెలు, గాడిదలపై ప్రయాణించి ఆలయానికి చేరుకునేవారు. 2004 తర్వాత ప్రభుత్వం ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో వాహనాల్లో నేరుగా దేవి ఆలయానికి చేరుకోవచ్చు. అయితే, సంప్రదాయం పాటించే వారు ఇప్పటికీ హింగ్లాజ్ దేవి ఆలయానికి నడిచి వెళ్తారు. అలా ఆలయ సమీపానికి చేరుకున్న భక్తులు అక్కడ ప్రవహించే హింగ్లోజ్ నదిలో స్నానమాచరించి దేవిని దర్శించుకుంటారు. హింగ్లాజ్ దేవిని దర్శించుకున్న తర్వాత భక్తులు అక్కడి సమీపంలో ఉన్న చంద్రగప్, కందేవారీ అనే బురదతో కూడిన అగ్నిపర్వతంపైకి వెళ్తారు. ఆ బురదలో పూలు చల్లి, తమ వెంట తెచ్చుకున్న కొబ్బరి కాయలను అందులో ముంచుతారు. బురద అంటిన ఆ కొబ్బరి కాయలను ఇంటిలో పెట్టుకుంటే శుభాలు జరుగుతాయని మరికొందరి నమ్మకం. కొందరు ఆ బురదను శరీరానికి పూసుకుంటారు. మరి కొందరు ఆ బురదతో చిన్న ఇళ్లు కడతారు. అలా చేస్తే వారి సొంత ఇంటి కల నిజమవుతుందని విశ్వాసం. హింగ్లాజ్ దేవి ఆలయం చుట్టూ గణేశ్‌దేవ, కాళీ మాత, గురుఘోరక్ నాథ్ ధూని, బ్రహ్మకుధ్, తిర్‌కుండ్, గురు నానక్‌రావ్, రామ్‌జరోఖా బేతక్, అనిల్‌కుద్, చౌరాసీ పర్వతం, చంద్రగూప్, అఘోరి పూజ తదితర ఆలయాలు, ప్రార్థనా ప్రదేశాలు ఉన్నాయి.

**కర్తార్‌పూర్ కారిడార్‌లా..** సిక్కులకు కర్తార్‌పూర్ కారిడార్‌లా భారతదేశంలోని హిందువులు హింగ్లాజ్‌దేవిని దర్శించుకోవడానికి కారిడార్‌ను ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. భాజపా మాజీ ఎంపీ తరుణ్ విజయ్ ఇదే విషయంపై ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. హింగ్లాజ్ దేవి ఆలయానికి కారిడార్‌ను ఏర్పాటు చేస్తే, ఇరుదేశాలు పర్యాటకంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. హింగ్లాజ్ దేవిని తమ కులదైవంగా భావించే వాళ్లు భారత్‌లో అనేకమంది ఉన్నారని, అలాంటి వాళ్లు ఆ దేవిని దర్శించుకునే భాగ్యం కలుగుతుందని ఆయన విన్నవించారు.






**గోపీచంద్ 'సాహసం' :**

ఒకప్పుడు హింగ్లాజ్‌దేవి ఆలయం గురించి తెలుగువారికి పెద్దగా తెలియదు. గోపీచంద్ కథానాయకుడిగా చంద్రశేఖర్ యేలేటి దర్శకత్వంలో వచ్చిన 'సాహసం' చిత్రం ఈ ఆలయ ఇతివృత్తంగా సాగుతుంది. ఓం హింగుళే పరమ హింగుళే అమృతరూపిణీ తనుశక్తి మనః శివే శ్రీ హింగుళాయ నమః స్వాహా

# మీరు మధుమేహులా?

## అయితే, రాత్రి వేళ ఈ ఫుడ్స్ తినకండి..!





డయాబెటీస్‌తో బాధపడుతున్నవారు రాత్రి వేళలో తీసుకునే ఆహారాలు వారి జీవితకాలంపై ప్రభావం చూపుతాయి. ఎక్కువ కాలం పాటు ఆరోగ్యంగా జీవించాలని కోరుకునే వారు కొన్ని రకాల ఆహారాలను రాత్రి వేళ దూరం పెట్టడం మంచిదంటున్నారు చైనా పరిశోధకులు. వీరి అధ్యయన ఫలితాలు 'ది జర్నల్ ఆఫ్ క్లినికల్ ఎండోక్రైనాలజీ అండ్ మెటబాలిజం' అనే పత్రికలో ప్రచురితమైంది. నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సర్వే నుంచి మధుమేహం ఉన్న 4,642 మంది డాటాను వీరు విశ్లేషించారు. వారిలో గుండె జబ్బుతో మరణించే ప్రమాదాన్ని కూడా పరిశోధకులు గుర్తించారు.వీరి అధ్యయనం ప్రకారం.. ఆహారం తీసుకునే సమయాలు మన శరీర జీవ గడియారానికి అనుగుణంగా ఉండాలి. ఇది సహజసిద్ధమైన అంతర్గత ప్రక్రియ. ఈ ప్రక్రియ మన నిద్రపోయే, మేల్కొని ఉండే చక్రాన్ని నియంత్రిస్తుంది. ప్రతి 24 గంటలకు ఒకసారి ఈ సైకిల్ పునరావృతమవుతుంది. కొన్ని రకాల ఆహారాలను రోజులో వేర్వేరు సమయాల్లో తీసుకోవడం వల్ల మధుమేహుల్లో ఆరోగ్య ఫలితాలు మెరుగుపడతాయి.మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయం బంగాళదుంపలు లేదా పిండి కూరగాయలు, మధ్యాహ్నం తృణధాన్యాలు, సాయంత్రం ఆకుకూరలు, బ్రోకలీ, పాలు వంటివాటితోపాటు ముదురు రంగుల్లో ఉండే కూరగాయలు తినడం వల్ల గుండె జబ్బులతో మరణించే అవకాశం తక్కువగా ఉంటుందని వారు గుర్తించారు. సాయంత్రం వేళల్లో ప్రాసెస్ చేసిన మాంసాన్ని ఎక్కువగా తిన్న వారు గుండె జబ్బులతో మరణించే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. పోషకాహార మార్గదర్శకాలతో పాటు సరైన ఆహార సమయాలను అలవర్చుకోవడం కూడా చాలా ముఖ్యమే అని పరిశోధన నిర్వహించిన చైనాలోని హర్బిన్ మెడికల్ యూనివర్శిటీకి చెందిన వైద్యుడు కింగ్రావో సాంగ్ పేర్కొన్నారు.

# హెూలి: ఇక్కడ పురుషులకు నిషేధం!



రకరకాల రంగులను ఒకరి మీద ఒకరు చల్లుకునే హెూలి పండుగను ఇష్టపడని వారంటూ ఉండరు. హెూలి కోసం పిల్లల నుంచి పెద్దల వరకు అంతా ఎదురు చూస్తుంటారు. ఎంతో సరదా గా చేసుకునే పండగని ఉత్తర ప్రదేశ్‌లోని ఓ గ్రామంలో మాత్రం మహిళలే చేసుకుంటారు. వీరి హెూలి సంబరాల్లోకి పురుషులు ఎవరైనా పొరపాటున వచ్చారంటే తన్నులు తినాల్సిందే. నిబంధన అతిక్రమించిన పురుషులకు శిక్షగా లంగా, జాకెట్‌ను ధరింపచేసి హెూలీ రంగులు చల్లుతారు. వందల ఏళ్లుగా ఆ గ్రామంలో ఇదే తంతు జరుగుతోంది.యూపీలోని హరీమ్‌పూర్ జిల్లాలో కుందౌరా అనే కుగ్రామం ఉంది. ఊరి జనాభా ఐదువేలు మాత్రమే. ఇక్కడ హెూలీ పండుగను కాస్త ప్రత్యేకంగా జరుపుకుంటారు. మూడురోజులపాటు హెూలీ సంబరాలు జరుగుతాయి. హెూలి మొదటి రోజు మాత్రం పురుషులు రంగులు చల్లుకుంటూ హెూలి ఆడతారు. రెండో రోజు కన్నెపిల్లలు, మహిళలు మాత్రమే హెూలి ఆడతారు. ఈరోజు మహిళలు, అమ్మాయిలు తమకు నచ్చిన దుస్తుల్లో ఆరు బయట హెూలి ఆడవచ్చు. ఈ సంబరాల్లోకి మగవాళ్లకు అస్సలు అనుమతి లేదు. వాళ్లు ఎట్టిపరిస్థితుల్లోనూ బయటకు రాకూడదు. అత్తాకోడళ్లు సైతం ఒకరిమీద ఒకరు రంగులు చల్లుకుంటూ నాట్యం చేస్తారు. సంప్రదాయం ప్రకారం మామగారి ముందు కోడళ్లు కొన్ని పద్ధతులు పాటించాలి. అందువల్ల పురుషులను ఈ పండక్కి బయటకు రానివ్వరు. పురుషులు ఇంటికే పరిమితమవ్వాలి లేదా ఊర్లో ఉండకూడదు. సూర్యాస్తమయం అయ్యాకే ఊర్లోకి రావాలి. హెూలీ రెండోరోజు పురుషులు ఆరుబయట కనిపించడం నిషేధం కనుక ఎవరైనా వచ్చారంటే శిక్షను అనుభవించాలి. ఆరుబయట కనిపించిన పురుషులకు లెహంగా చోళీ ధరింపచేసి రంగులు చల్లుతారు. కొన్ని సందర్భాల్లో మహిళలు వారిని కొడుతుంటారు మూడో రోజు హెూలి పండుగను రామ్ జానకి గుడి ఆవరణలో నిర్వహిస్తారు. కుటుంబంలో ఉన్న చిన్నా పెద్ద మొత్తం దీనిలో పాల్గొంటారు. అర్ధరాత్రి వరకు జరిగే ఈ సంబరాల్లో మహిళలు డోలు, కంజిరాలు వాయిస్తూ నృత్యం చేస్తారు. కొంతమంది మహిళలంతా కలిసి ఒక గ్రూపుగా ఏర్పడి ఆకర్షణీయంగా కనిపిస్తారు. సాయంత్రం కాగానే ప్రత్యేకమైన వంటకాలను తయారు చేసి ఇంట్లో పురుషులకు వడ్డిస్తారు. ఇక్కడ కూడా ఫోటోలు, వీడియోలు నిషేధం.

# ఈ పానీయాలతో కొలెస్ట్రాల్‌కు చెక్!


న్యూఢిల్లీ : గుండె ఆరోగ్యానికి ముప్పు కలిగించే కారకాల్లో అధిక కొవ్వు ముందువరసలో నిలుస్తుంది. హృద్రోగ ముప్పును నివారించేందుకు కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను సరైన రీతిలో ఉండేలా చూసుకోవాలి. రక్తంలో కొవ్వు పేరుకుపోకుండా నిత్యం వ్యాయామం చేయడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి. కొలెస్ట్రాల్‌ను తగ్గించుకునేందుకు తక్కువ సమయంలోనే కొన్ని పానీయాలను కూడా చేసుకుని తీసుకోవడం మేలని నిపుణులు సూచిస్తున్నారు.టమాట జ్యూస్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఉపకరిస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. సలాడ్స్‌తో పాటు వంటకాల్లో కలిపి, పచ్చిగా కూడా టమాటాలను వాడుతుంటారు. టమాట జ్యూస్ తరచూ తీసుకోవడం ద్వారా శరీరంలో కొవ్వును తగ్గించవచ్చు. టమాట జ్యూస్‌లో ఉండే లికోపిన్ కణాలు దెబ్బతినకుండా కాపాడుతుంది.ఇక యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే గ్రీన్ టీతో కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను ఆరోగ్యకరంగా ఉంచడంతో పాటు బరువు తగ్గడం, రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు గ్రీన్‌టీతో కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. విటమిన్ సీ కూడా గ్రీన్‌టీలో తగినంత మోతాదులో లభిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు కలిగిన డార్క్ చాకొలేట్‌తో కూడిన చాక్లెట్ డ్రింకులు కూడా కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ఇక ప్లాంట్ బేస్డ్ మిల్క్‌లో బెర్రీస్‌ను కలిపిన పానీయం తీసుకుంటే కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది.




# మీరు మధుమేహులా?

## అయితే, రాత్రి వేళ ఈ ఫుడ్స్ తినకండి..!






డయాబెటీస్‌తో బాధపడుతున్నవారు రాత్రి వేళలో తీసుకునే ఆహారాలు వారి జీవితకాలంపై ప్రభావం చూపుతాయి. ఎక్కువ కాలం పాటు ఆరోగ్యంగా జీవించాలని కోరుకునే వారు కొన్ని రకాల ఆహారాలను రాత్రి వేళ దూరం పెట్టడం మంచిదంటున్నారు చైనా పరిశోధకులు. వీరి అధ్యయన ఫలితాలు 'ది జర్నల్ ఆఫ్ క్లినికల్ ఎండోక్రైనాలజీ అండ్ మెటబాలిజం' అనే పత్రికలో ప్రచురితమైంది. నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సర్వే నుంచి మధుమేహం ఉన్న 4,642 మంది డాటాను వీరు విశ్లేషించారు. వారిలో గుండె జబ్బుతో మరణించే ప్రమాదాన్ని కూడా పరిశోధకులు గుర్తించారు.వీరి అధ్యయనం ప్రకారం.. ఆహారం తీసుకునే సమయాలు మన శరీర జీవ గడియారానికి అనుగుణంగా ఉండాలి. ఇది సహజసిద్ధమైన అంతర్గత ప్రక్రియ. ఈ ప్రక్రియ మన నిద్రపోయే, మేల్కొని ఉండే చక్రాన్ని నియంత్రిస్తుంది. ప్రతి 24 గంటలకు ఒకసారి ఈ సైకిల్ పునరావృతమవుతుంది. కొన్ని రకాల ఆహారాలను రోజులో వేర్వేరు సమయాల్లో తీసుకోవడం వల్ల మధుమేహుల్లో ఆరోగ్య ఫలితాలు మెరుగుపడతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయం బంగాళదుంపలు లేదా పిండి కూరగాయలు, మధ్యాహ్నం తృణధాన్యాలు, సాయంత్రం ఆకుకూరలు, బ్రోకలీ, పాలు వంటివాటితోపాటు ముదురు రంగుల్లో ఉండే కూరగాయలు తినడం వల్ల గుండె జబ్బులతో మరణించే అవకాశం తక్కువగా ఉంటుందని వారు గుర్తించారు. సాయంత్రం వేళల్లో ప్రాసెస్ చేసిన మాంసాన్ని ఎక్కువగా తిన్న వారు గుండె జబ్బులతో మరణించే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. పోషకాహార మార్గదర్శకాలతో పాటు సరైన ఆహార సమయాలను అలవర్చుకోవడం కూడా చాలా ముఖ్యమే అని పరిశోధన నిర్వహించిన చైనాలోని హర్బిన్ మెడికల్ యూనివర్శిటీకి చెందిన వైద్యుడు కింగ్రావో సాంగ్ పేర్కొన్నారు.


# మనసు మాట వినాలా?

## లేక బ్రెయిన్ మాట వినాలా? దేని మాట వింటే ఏమౌతుందో తెలుసా?

ప్రతి మనిషి తన జీవితంలో ఎన్నో నిర్ణయాలు తీసుకుంటాడు. రోజురోజుకూ తన నిర్ణయాలు కూడా మారుతుంటాయి. ఒక్క రోజులోనే ఎన్నో నిర్ణయాలు తీసుకునే మనిషి.. ఆ నిర్ణయాలను దేని ఆధారంగా తీసుకుంటారు. ఒక కన్‌క్లూజన్‌కు ఎలా వచ్చేస్తాడు. ఆ నిర్ణయం సరైనదేనా.. కాదా అని ఎలా ఫైనల్ చేసుకుంటాడు అనేదానిపై ఇప్పటికీ పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి.అయితే.. మనుషులు ఏ నిర్ణయం తీసుకున్నా ఆ నిర్ణయం వెనుక వాళ్ల బ్రెయిన్ లేదా మనసు ఉంటుంది. కొందరు మనసుతో ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటారు. మరికొందరు బ్రెయిన్‌తో ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటారు. ఎప్పుడైనా వివేకంతో ఆలోచించేవాడు.. బ్రెయిన్ మాట వింటాడట. మనసు మాట వినేవాడు మాత్రం ప్రోయాక్టివ్ బిహేవియర్‌ను కలిగి ఉంటాడట. ఈ ప్రోయాక్టివ్ బిహేవియర్ అంటే.. ఇతరులు కష్టాల్లో ఉంటే తట్టుకోలేకపోవడం, ఎప్పుడూ ఎదుటివారికి సాయం చేయాలనే గుణాన్ని కలిగి ఉండటం. దీన్నే ఎమోషనల్ అని కూడా అంటారు. మనసు చెప్పిన మాట వినడం వల్ల చాలామంది ఇతరుల చేతుల్లో మోసపోతుంటారట. దానికి కారణం.. ఎదుటివాళ్లను ఈజీగా నమ్మేయడం. ఎవరైనా కష్టాల్లో ఉన్నారంటే వెంటనే తమ దగ్గర ఉన్నదంతా ఇచ్చేయడం.. ఎదుటివారి కష్టాలను తెలుసుకొని ఎమోషనల్ అవడం అనేది ఎదుటివారికి చాన్స్‌గా మారుతుందని.. అందుకే ఎమోషనల్‌గా ఉండేవారు.. మనసు మాట వినేవారు.. ఈజీగా వేరేవాళ్ల బుట్టలో పడతారట.కానీ.. రేషనల్‌గా ఆలోచించేవాళ్లు.. బ్రెయిన్ మాట వింటారట. బ్రెయిన్ మాట వినేవాళ్లు అంత తొందరగా ఏ విషయంలోనూ కన్విన్స్ కారు. లాజిక్ మాట్లాడుతారు. ఎలాంటి ఎమోషన్స్‌కు లొంగరు.. అని పరిశోధకులు చెబుతున్నారు.మంజా గార్ట్‌నర్ అనే రీసెర్చర్ తన టీమ్‌తో కలిసి 1828 మందిపై రీసెర్చ్ చేశారు. వాళ్లు తీసుకునే నిర్ణయాల ఆధారంగా.. రేషనల్ థింకింగ్ ఉన్నవాళ్లు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారు.. ఎమోషనల్ థింకింగ్ ఉన్నవాళ్లు ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారో ఒక అంచనాకు వచ్చారు. తద్వారా.. రేషనల్ థింకింగ్ ఉన్నవాళ్లు బ్రెయిన్ చెప్పినట్టు వింటారని.. ఒకటికి పది సార్లు ఆలోచించి ఏ నిర్ణయమైనా తీసుకుంటారని పరిశోధకులు ఒక అంచనాకు వచ్చారు. అదే ఎమోషనల్ థింకింగ్ ఉన్నవాళ్లు తమ మనసు ఏది చెబితే అది వింటారని.. చాలా త్వరగా వీళ్లు నిర్ణయాలు తీసుకుంటారని.. వీళ్లు బ్రెయిన్ మాటను బేఖాతరు చేస్తారని రీసెర్చ్‌లో



# ఉడికించిన శనగలు, బొబ్బర్లు తిన్నారంటే.. ఇక



టీనేజర్లు ఎక్కువగా ఆటలాడుతూ ఉంటారు కాబట్టి రోజుకి కనీసం గుప్పెడు డ్రై ఫ్రూట్స్ తినేలా చూసుకోవాలి. ఉదయం, సాయంత్రం కలిపి కనీసం అర లీటరు పాలు తాగేలా చూసుకోవాలి. ఉడికించిన సెనగలు, బొబ్బర్లు ఎక్కువ సమయంపాటు శక్తినిస్తాయి. కాబట్టి బాస్కెట్‌బాల్, క్రికెట్‌లాంటి ఆటల్లో పాల్గొనే పిల్లలకు వీటిని స్నాక్స్‌గా ఇస్తూ ఉండాలి. ఫైబర్ ఉండే ఏ ఆహారమైనా బరువు తగ్గిస్తుంది. చిలగడదుంపను తింటే ఇక ఆకలి వెయ్యదు. చాలా సేపు అలాగే ఉంటుంది. కాబట్టి ఇంకేవీ తినబుద్ధి కాదు. ఫలితంగా బరువు తగ్గుతారు. ఉడకబెట్టి తింటే ఎక్కువ మేలుంటుంది. నారింజ, బత్తాయి వంటి నిమ్మజాతి పండ్లు తినడం వల్ల పిల్లల్లో



రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో ఉండే విటమిన్ సీ వల్ల ఫ్లూ, జలుబు, ఫీవర్ తగ్గుతుంది. రోజులో కనీసం అరగంట యోగా చేయడం మూలంగా, శరీరంలోని అనేక విషతుల్య మలినాలు తొలగుతాయి. ముఖ్యంగా ప్రాణాయామం, సూర్య నమస్కారాలు వంటి శ్వాస సంబంధిత ప్రక్రియలు ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచగలవు. యోగా ఊపిరితిత్తులను బలపరచడమే కాకుండా, వాటిని శుభ్రపరుస్తుంది. అంతేకాదు, ఒత్తిడికి కూడా దూరంగా ఉండవచ్చు.



# మోదీ గ్యారంటీ.. వికసిత్ భారత్

దేశంగా భారత్ అవతరించేందుకు మోదీ సారథ్యంలో బీజేపీ అనుసరించబోయే విధానాలను వివరిస్తూ మేనిఫెస్టోను విడుదల చేసింది.మొత్తం 14 అంశాలతో మేనిఫెస్టోను రూపొందించారు. సమృద్ధ్ భారత్, విశ్వబంధు, సురక్షిత భారత్, ప్రపంచస్థాయి మౌలికవసతుల కల్పన, స్వచ్ఛ భారత్, ఈజ్ ఆఫ్ డూయింగ్, అత్యుత్తమ శిక్షణ, క్రీడా వికాసం, సాంకేతిక వికాసం, సంతులిత అభివృద్ధి వంటి అంశాలను చేర్చింది. న్యూఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఉదయం 8:30కి పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, అగ్రనేతలు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి ప్రధాని మోదీ ఈ మ్యానిఫెస్టోను విడుదల చేశారు.మేనిఫెస్టోలోని అంశాలను వివరించిన ప్రధాని మోదీ పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధే మా లక్ష్యమని తెలిపారు. 'పేదలకు ఇంటింటికి పైప్ ద్వారా గ్యాస్ కనెక్షన్ ఇస్తాం, సూర్య ఘర్ పథకం కింద ఉచితంగా విద్యుత్తు సరఫరా, ఇంటి పైకప్పు నుంచి సౌర విద్యుత్ ఉత్పత్తితో ఆదాయం, మూడు కోట్ల మంది మహిళలను లక్ష అధికారులను చేస్తాం,ఐదేళ్లపాటు 80 కోట్ల మందికి ఉచిత రేషన్, చిల్లర వర్తకులకు గ్యారెంటీ లేకుండా రూ.50 వేల రుణాలు, ముద్ర పథకం రుణం 20 లక్షల రూపాయలకు పెంపు, 10 కోట్ల మంది రైతులకు పిఎం కిసాన్ పథకం కొనసాగింపు, మూడు కోట్ల మంది మహిళలకు ఉచితంగా ఇల్లు నిర్మిస్తాం, తమిళ భాషకు విశ్వ వ్యాప్తి కల్పిస్తాం, 70 ఏళ్లు పూర్తయినవారికి ఆయుష్మాన్ భారత్ పథకం వర్తింపు.. దేశం నాలుగు దిక్కుల్లో నాలుగు బుల్లెట్ రైళ్లు పరుగులు పెట్టిస్తాం, అవినీతిపరులను జైలుకు పంపిస్తాం' అని మోదీ తెలిపారు. వచ్చే ఐదేళ్లు దేశానికి ఏం చేయబోతున్నామో ఇందులో వివరించారు. విడుదల కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున మేనిఫెస్టో విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. 2014లో ప్రధాని అయిన తర్వాత పేదల కోసమే బీజేపీ ప్రభుత్వం అని మోదీ చెప్పారు. మోదీ నేతృత్వంలోని పదేళ్లలో దేశం ఎంతో ప్రగతి సాధించిందని తెలిపారు. మారుమూల ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించామని నడ్డా పేర్కొన్నారు. 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ అందజేస్తున్నామని అన్నారు.

# ఏపీలో రాళ్ల దాడులు

చంద్రబాబుపైకి రాయి విసిరి అక్కడ్నుంచి పరారయ్యాడు. అయితే, చంద్రబాబుకు తగలకుండా పక్కకుపడింది. ప్రజాగళం వాహనం వెనుక నుంచి రాయి విసిరి అక్కడ్నుంచి పరారు కావడంతో నిందితుడి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. వరుస రాళ్ల దాడుల ఘటనలు జరుగుతుండటంపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం చీకట్లో సీఎం జగన్‌పై గులకరాయి పడింది. ఇప్పుడు కరెంటు ఉన్నప్పుడే నాపై రాయి విసిరారు. గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ ఈ పనిచేస్తోంది అని చంద్రబాబు ఆరోపించారు. తెనాలిలో పవన్ కళ్యాణ్ పై కూడా రాళ్ళు వేశారు. విజయవాడలో నిన్న జరిగిన డ్రామా గురించి కూడా తేలుస్తా. గత ఎన్నికలప్పుడు కూడా నాపై రాళ్లు వేశారు. క్లైమోర్ మైన్స్‌కే భయపడలేదు ఈ రాళ్లకు భయపడతానా? అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.జగన్ సభలో కరెంట్ పోయింది. ఎవరు బాధ్యత వహించాలి. కరెంట్ బంద్ చేసిన వారిపై, రాళ్లు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. జగన్ పోలీసులు, ఇంటెలిజెన్స్ సిబ్బంది ఏం చేస్తున్నారు. దాడులు చేస్తే.. చూస్తూ ఉండటానికే పోలీసులు ఉన్నారా? అని చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. జగన్ ఒకప్పుడు కోడికత్తి డ్రామా ఆడారు. బాబాయి హత్యను నా మీద నెట్టాలని ప్రయత్నించారు. విజయవాడలో జరిగిన రాయి దాడి ఘటనను అందరం ఖండించాం. పేటీఎం బ్యాచ్ కుక్కలు ఇష్టానుసారంగా మొరిగాయి. రాళ్లు నేనే వేయించినట్లు మాట్లాడారు అని చంద్రబాబు మండిపడ్డారు. కాగా, ఏపీలో వరుసగా జరుగుతున్న రాళ్ల దాడులు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.

# ప్రాంతీయ పార్టీల్లో కుటుంబాల ఆధిపత్యం

రాజమండ్రి లోక్‌సభ నుంచి బీజేపీ తరపున పోటీలో ఉన్నారు.

### టీడీపీలో మరికొన్ని బలమైన కుటుంబాలకు మూడు టిక్కెట్లు

మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు పెద్ద కుమార్తె తుని నుంచి పోటీ చేస్తుండగా, ఆయన చిన్నల్లుడు ఏలూరు పార్లమెంటు నుంచి బరిలో ఉన్నారు. ఆయన వియ్యంకుడు పుట్టా సుధాకర్ యాదవ్ కడప జిల్లా మైదుకూరు నుంచి బరిలోకి దిగారు. ప్రస్తుతం టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న కింజరాపు అచ్చెన్నాయుడు టెక్కలి నుంచి, ఆయన అన్న ఎర్రన్నాయుడు కుమారుడు రామ్మోహన్‌నాయుడు శ్రీకాకుళం లోక్‌సభ స్థానం నుంచి పోటీలో ఉన్నారు. రామ్మోహన్‌నాయుడు సోదరి భర్త ఆదిరెడ్డి వాసు రాజమండ్రి సిటీ నుంచి పోటీ చేస్తున్నారు. ఇటీవల వైసిపి నుంచి టిడిపిలో చేరిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం రెండు చోట్ల పోటీకి దిగారు. నెల్లూరు లోక్‌సభ స్థానానికి ఆయన పోటీ చేస్తుండగా, ఆయన భార్య వేమిరెడ్డి ప్రశాంతి కొవ్వూరు నుంచి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. నెల్లూరు సిటీ నుంచి మాజీమంత్రి పి నారాయణ బరిలో ఉండగా విశాఖపట్నం భీమిలి నుంచి ఆయన వియ్యంకుడు గంటా శ్రీనివాసరావు పోటీ చేస్తున్నారు.

### వైసీపీలోనూ ఫ్యామిలీ ప్యాకేజీలు

వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల శాసనసభ నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన బాబాయి కొడుకు వైఎస్ అవినాష్ రెడ్డి కడప లోక్‌సభ నుంచి, ఆయన మేనమామ రవీంద్రనాథ రెడ్డి కమలాపురం నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నారు. జగన్ కుటుంబంతోనే బంధుత్వం ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలు నుంచి పోటీ చేస్తున్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబానికి వైసిపిలో నాలుగు టికెట్లు దక్కాయి. చీపురుపల్లి నుంచి ఆయన పోటీ చేస్తుండగా, ఆయన భార్య బొత్స ఝాన్సీ విశాఖపట్నం లోక్‌సభ స్థానం నుంచి, సోదరుడు అప్పల నరసయ్య గజపతినగరం నుంచి, తమ్ముడు వరుసైన అప్పలనాయుడు నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి వైసిపి తరపున నామినేషన్ వేయనున్నారు. శ్రీకాకుళం జిల్లాలో మంత్రి ధర్మాన ప్రసాదరావు శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి, ఆయన సోదరుడు ధర్మాన కృష్ణదాస్ నరసన్నపేట నుంచి పోటీ చేయనున్నారు. చిత్తూరు జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి మూడు టికెట్లు దక్కాయి. పుంగనూరు నుంచి ఆయనకు తంబళ్లపల్లి నుంచి ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, రాజంపేట లోక్‌సభ నుంచి ఆయన కొడుకు ఎంపి మిథున్ రెడ్డి బరిలోకి దిగనున్నారు.

### శిల్పా, చెవిరెడ్డి, మేకపాటి, అంబటి కుటుంబాలకు రెండేసి చోట్ల చాన్స్

కర్నూలు జిల్లాలో శిల్పా కుటుంబానికి, చిత్తూరులో చెవిరెడ్డి కుటుంబానికి, నెల్లూరులో మేకపాటి కుటుంబానికి, గుంటూరు జిల్లాలో అంబటి కుటుంబానికి రెండు టికెట్లు చొప్పున దక్కాయి. శ్రీశైలం నుంచి శిల్పా చక్రపాణి రెడ్డి పోటీ చేస్తుండగా, ఆయన సోదరుడి కుమారుడు శిల్పా రవిచంద్రారెడ్డి నంద్యాల నుంచి బరిలో ఉన్నారు. చంద్రగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఈసారి ఒంగోలు పార్లమెంటు నుంచి పోటీలో ఉండగా, ఆయన కొడుకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చంద్రగిరి నుంచి బరిలోకి దిగనున్నారు. మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి సోదరుడు రాజగోపాల్ రెడ్డి ఉదయగిరి నుంచి, ఆయన కుమారుడు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆత్మకూరు నుంచి బరిలో దిగనున్నారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి నుంచి మంత్రిగా ఉన్న అంబటి రాంబాబు సత్తెనపల్లి నుంచి పోటీ చేస్తున్నారు. ఇదే జిల్లా పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థిగా రాంబాబు సోదరుడు అంబటి మురళి పోటీ చేస్తున్నారు. మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డితో పాటు ఆయన సోదరులు ఇద్దరు కూడా ఎన్నికల బరిలో ఉన్నారు.

# కవిత కోసం రామన్న ఢిల్లీ బాట

కేంద్ర కార్యాలయంలో కవితను కలిసి ధైర్యం చెప్పారు. న్యాయం తమవైపే ఉందని, అధైర్యపడవద్దని కవితకు సోదరుడు కేటీఆర్ ధైర్యం చెప్పారు. సోమవారం సీబీఐ కస్టడీ ముగియనుండటంతో మంగళవారం ఉదయం 10 గంటలకు కవితను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరచనున్నారు. కవిత కస్టడీ పొడిగించాలని సీబీఐ తరఫు లాయర్లు కోర్టును కోరనున్నారు.

### కవిత పిటిషన్లు తోసిపుచ్చిన న్యాయస్థానం

ఎమ్మెల్సీ కవితను 3 రోజుల సీబీఐ కస్టడీకి అనుమతిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. అంతకు ముందు ఆమె దాఖలు చేసిన పిటిషన్లను కోర్టు తోసిపుచ్చింది. సీబీఐ తనను ప్రశ్నించడాన్ని, అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత పిటిషన్లు దాఖలు చేశారు. అడిగిన ప్రశ్నలనే సీబీఐ మళ్లీ మళ్లీ అడుగుతోందని, తనను కస్టడీకి ఇవ్వొద్దని కోరారు. కానీ సీబీఐ వాదనలతో ఏకీభవించిన రౌస్ అవెన్యూ కోర్టు ఆమెను 3 రోజుల సీబీఐ కస్టడీకి అనుమతించింది. కాగా, ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మార్చి 15న ఈడీ అధికారులు హైదరాబాద్ కు వచ్చి ఆమెను అరెస్ట్ చేయడం తెలిసిందే. ఆమె కస్టడీని ఇప్పటికే మూడు సార్లు పొడిగించింది కోర్టు. కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 16న (మంగళవారం) విచారణ జరగనుంది.

# జగన్ గాయానికి కుట్లు

జగన్ గాయపడ్డారు. ఎడమకంటి పైభాగం, నుదుటిపై గాయమైంది. అక్కడికక్కడే ప్రథమ చికిత్స చేసుకున్న అనంతరం బస్సు యాత్రను యథాతథంగా కొనసాగించారు. రాత్రి విరామం అనంతరం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. ఆ సమయంలో జగన్ భార్య వైఎస్ భారతి, ముఖ్యమంత్రి కార్యక్రమాల కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, కొందరు వైఎస్ఆర్సీపీ నాయకులు, అధికారులు ఉన్నారు. డాక్టర్లు ఆయనకు చికిత్స అందించారు. గాయానికి కుట్లు వేశారు. మూడు కుట్లు వేసినట్లు సమాచారం.

# ఇజ్రాయేల్‌పై ఇరాన్ దాడి

ఇజ్రాయేల్‌పై డజన్ల కొద్దీ డ్రోన్‌లను ఇరాన్ ప్రయోగించింది. శనివారం రాత్రి ఇజ్రాయేల్‌పై డజన్ల కొద్దీ డ్రోన్లను ప్రయోగించినట్టు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ వెల్లడించింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే ఇజ్రాయేల్‌కు అమెరికా మద్దతు ప్రకటించింది. ఆ దేశానికి సమీపంగా క్షిపణి విధ్వంసక యుద్ధ నౌకలను మోహరించింది. మరోవైపు, ఇరాన్ ప్రయోగించిన వందకుపైగా డ్రోన్ల లక్ష్యాలను చేరుకోవడానికి గంటల కొద్దీ సమయం పడుతుందని, వాటిని ఎదుర్కొనేందుకు తమ సైన్యం సిద్ధంగా ఉన్నామని ఇజ్రాయేల్ సైన్యం ప్రకటించింది. ఇరాన్ నుంచి ఇరాక్ గగనతలం మీదుగా ఇజ్రాయేల్‌వైపు డజన్ల కొద్దీ డ్రోన్‌లు ఎగురుతున్నట్లు ఇరాకీ భద్రత వర్గాలు, స్థానిక మీడియా తెలిపాయి. అయితే. వీటిల్లో కొన్నింటిని సిరియా లేదా జోర్డాన్ మీదుగా ఇజ్రాయేల్ కూల్చివేసింది. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇజ్రాయేల్, జోర్డాన్, లెబనాన్, ఇరాక్ తమ గగనతలాన్ని మూసివేశాయి. ఈ క్రమంలో సిరియా, జోర్డాన్ తమ వైమానిక దళాలను అప్రమత్తం చేశాయి.ఏప్రిల్ 1న సిరియాలోని ఇరాన్ రాయబార కార్యాలయంపై దాడి జరిగినప్పటి నుంచి పశ్చిమాసియా నివురుగప్పిన నిప్పులా మారిపోయింది. డ్రోన్ దాడిలో ఇరాన్ ఖుద్స్ ఫోర్స్‌కు చెందిన పలువురు సీనియర్ సైనికాధికారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి ఇజ్రాయేల్ కారణమని, ఆ దేశం మరో ఘోర తప్పిదం చేసిందని ఇరాన్ మండిపడింది. వారికి తగిన శిక్షవేస్తామని ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. ఇందులో అమెరికా జోక్యం చేసుకోకుండా ఉండాలని సూచించింది. ఈ అంశాన్ని ఇంతటితో ముగించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. అటు, ఇజ్రాయేల్‌పై ఇరాన్ దాడి చేయడం ఖాయమని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు. ఇజ్రాయేల్‌కు తాము పూర్తిగా అండగా ఉంటామని ఆయన పునరుద్ఘాటించారు. అన్నిరకాలుగా టెల్ అవీవ్‌కు సాయం చేస్తామని.. ఆ దేశ భద్రతకు తాము హామీ అని డెలావేర్‌లో జాతీయ భద్రతా సలహాదారులతో సమావేశం ముగిసిన అనంతరం బైడెన్ ప్రకటించారు. గత అక్టోబరు 7 నుంచి గాజాలో హమాస్-ఇజ్రాయేల్ మధ్య జరుగుతోన్న యుద్ధం పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు కారణమైంది. లెబనాన్, సిరియాతో సరిహద్దులకు వ్యాపించింది. యెమెన్, ఇరాక్ వంటి దేశాల నుంచి ఇజ్రాయేల్ లక్ష్యాలపై దాడులు జరుగుతున్నాయి. యెమెన్‌కి చెందిన హౌతీ గ్రూప్ ఇజ్రాయేల్‌పై డ్రోన్‌లను కూడా ప్రయోగించిందని బ్రిటిష్ సముద్ర భద్రతా సంస్థ అంబరీ ఒక ప్రకటనలో తెలిపింది. ఆ ఘర్షణలు ఇప్పుడు ఇరాన్, దాని మిత్రదేశాలు ఇజ్రాయేల్, దాని ప్రధాన మద్దతుదారు అమెరికా మధ్య ప్రత్యక్ష సంఘర్షణగా మారే ప్రమాదం ఉంది.

# రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదు

ఆరోజు మహాత్మ గాంధీతో పోల్చి చూడదగిన గొప్ప నాయకుడు. బడుగు బలహీన వర్గాల కోసం దళిత గిరిజన వర్గాల కోసం ఏ కార్యక్రమం ఏర్పాటు చేసినా అవన్నీ కూడా అంబేద్కర్ ఆలోచన నుంచి వచ్చినవే. కొలంబియా యూనివర్సిటీలో ఆయనకు ఇచ్చిన ఘనమైన నివాళి మనమందరం గుర్తు తెచ్చుకోవాలి. అంబేద్కర్ ఆధునిక భారతదేశ జాతిపిత అనేటువంటి మాట చెప్పింది. సమాజంలో సమానత్వం రావాలి అంటే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగించాల్సిన అవసరం ఉన్నది. రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదు అంటే కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి. ప్రజలంతా కలిసి అంబేద్కర్ ఆలోచనల కోసం ఆయన ఆశయాల కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా అందరం కలిసి ముందుకు సాగుదామని విజ్ఞప్తి చేస్తున్నాను.' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# అవినీతి నేతలందరినీ బీజేపీలో చేర్చుకోవడమే

# మోదీ గ్యారంటీ : భూపేష్ బఘేల్

బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో అసత్యాల పత్రమని విపక్షం తీవ్ర విమర్శలు గుప్పించింది. బీజేపీ ఎన్నికల ప్రణాళిక తప్పుల తడకని దుయ్యబట్టింది. చత్తీస్‌ఘఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్ బీజేపీ మేనిఫెస్టోపై విరుచుకుపడ్డారు. అవినీతి నేతలందరినీ బీజేపీలో చేర్చుకోవడమే మోదీ గ్యారంటీయా అని కాషాయ నేతలను ఆయన నిలదీశారు. ఇక అంతకుముందు బీజేపీ మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు బూటకమని కాంగ్రెస్, ఆప్ నేతలు విమర్శించారు.సమాజంలో ఏ వర్గానికీ ప్రధాని నరేంద్ర మోదీ మేలు చేయలేదని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. బీజేపీ మేనిఫెస్టోను ఏ ఒక్కరూ విశ్వసించరని అన్నారు.రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పిన మోదీ రైతులకు కనీస మద్దతు ధరను కల్పిస్తామని మాట తప్పారని ఖర్గే ఆరోపించారు. మోదీ తన హయాంలో ఏ వర్గానికీ మేలు చేయలేదన్నారు. బీజేపీ మేనిఫెస్టో సంకల్ప పత్రం కాదని, క్షమాపణ పత్రంలా ఉందని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా వ్యాఖ్యానించారు.ప్రధాని మోదీ దేశ దళితులు, రైతులు, యువత, గిరిజనులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ మేనిఫెస్టో అసత్యాల పత్రమని దీన్ని ఎవరూ నమ్మరని ఖేరా పేర్కొన్నారు. ఇక బీజేపీ మేనిఫెస్టోలో రైతులకు కనీస మద్ధతు ధర ఊసే లేదని కాంగ్రెస్ నేత సుప్రియా శ్రీనటె వ్యాఖ్యానించారు. ఇక బీజేపీ మేనిఫెస్టో బూటకపు హామీలు గుప్పించిందని ఢిల్లీ మంత్రి, ఆప్ నేత ఆతిషి ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ధరల మంట, నిరుద్యోగంపై బీజేపీ పెద్దగా దృష్టి సారించలేదని ఆమె పేర్కొన్నారు.

# సకల భోగాలు అనుభవించి సిగ్గులేకుండా

# విమర్శలా? : సతీష్ రెడ్డి ఫైర్

హైదరాబాద్ : కె.కేశవరావువ్యవహారం కడుపునిండా తిన్నాక గారెలు చేదు అన్నట్టుగా ఉంది. బీఆర్ఎస్ పార్టీలో సకల భోగాలు అనుభవించి ఇప్పుడు అవాకులు చవాకులు పేలుతున్నారు. కేటీఆర్ తన కుటుంబాన్ని చీల్చారంటూ చిల్లర ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేకే కుటుంబాన్ని ఆయనే స్వహస్తాలతో చీల్చుకున్నారు.కూతురి రాజకీయ భవిష్యత్తు కోసం కొడుకును దూరం చేసుకున్నారని చెప్పారు. కొడుకును పార్టీ మారమని అర్ధరాత్రి మెజులు పెట్టి వేధించింది దూరం చేసుకున్నది ఆయనేనని పేర్కొన్నారు. తాను చేసిన తప్పుకు కేటీఆర్ పై విమర్శలు చేయడం అంత చిల్లర పని మరొకటి లేదని విమర్శించారు. కేశవరావుకు బీఆర్ఎస్లో ఇచ్చిన గౌరవం ఆయన దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎక్కడ దొరకలేదు. ఆయనకు రెండుసార్లు రాజ్యసభ ఎంపీగా అవకాశం ఇచ్చారు. పార్టీ జనరల్ సెక్రటరీ బాధ్యతలు కూడా ఇచ్చారు.

### మాట్లాడటం రాకున్నా మర్యాద ఇచ్చారు..

కనీసం ఒక వేదికపై పదిమంది వినగలిగేలా, పదిమందికి అర్థమయ్యేలా మాట్లాడలేకపోయినా.. సీనియర్ నాయకుడు కాబట్టి కేసీఆర్, కేటీఆర్ ఆయనకు సముచిత గౌరవం ఇచ్చారని తెలిపారు. ఆయనకే కాదు ఆయన కుటుంబానికి చాలా చేశారని చెప్పారు. అసలు రాజకీయం తెలవని ఆయన కూతురుకి హైదరాబాద్ మేయర్ గా అవకాశం కల్పించారు. ప్రచారంలో అన్ని తానే ఉండి గెలిపించిన వ్యక్తి కేటీఆర్ అని పేర్కొన్నారు.

అంతేకాదు తన కొడుక్కి పదవి కావాలని అడగ్గానే కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారు. అయినా కేశవరావు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇన్ని చేసినా తన కొడుకుకి ఎమ్మెల్సీ ఇవ్వలేదంటూ ఇప్పుడు ఆయనను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తండ్రి చేస్తున్నది తప్పు అనే విషయం తెలుసు కాబట్టి ఆయన కుమారుడు బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు.

# రూ.100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి

# యువతకు మేలు చేస్తా: వెంకట్రామిరెడ్డి

మెదక్ : మెదక్ గడ్డ అంటేనే గులాబీ అడ్డ అని, మెదక్ గడ్డ మీద గులాబీ జెండా ఎగురడం ఖాయమని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, పి వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆదివారం తూప్రాన్‌లో జరిగిన తూప్రాన్, మనోహరబాద్ మండల పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడా అధికారిగా, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గా ఇక్కడ పని చేశాన న్నారు. నాటి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో 50 ఏండ్లు ముందుకు పోయిందన్నారు.

మాయ మాటలు రావని, ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామని, ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతున్నామన్నారు. నాకు డబ్బు మీద యావ లేదని, పేద ప్రజల సేవ మీదనే నా దృష్టి ఉందన్నారు. రూ.100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి మీకు అండగా ఉంటామన్నారు. యువతీ, యువకులకు కోచింగ్ కేంద్రాలు, వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు
.మహిళలకు సైతం కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి అండగా నిలుస్తామని చెప్పారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు.

# మహనీయుడు అంబేడ్కర్

**- తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్**

**- తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** రాజ్యాంగమనే శక్తితో సామాజిక, ఆర్థిక, రాజకీయ స్వరూపాలనే మార్పు చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని మాజీ ఎమ్మెల్యే తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంబేద్కర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ నాయకులతో కార్యకర్తలతో మహిళలతో కలిసి నివాళులర్పించారు. గూడూరు పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం పార్టీ కార్యాలయం నందు జన్మదిన వేడుకలను నియోజకవర్గం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో కలసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూబడుగు బాబాసాహెబ్ రూపొందించిన రాజ్యాంగం దేశానికి రక్షణ కవచం వంటిదన్నారు. ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్య వ్యవస్థలను స్థాపించడంలో అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదన్నారుబలహీన వర్గాల అభ్యునతి కోసం పాటు పడిన మహా నేత అంబేద్కర్ అన్నారు.ఆర్థిక వేత్తగా, ప్రొఫెసర్‌గా, లాయర్‌గా, రాజ్యాంగ నిర్మాతగా ఇలా ఎన్నో సేవలు అందించానన్నారు. దీన జనులు, దళితుల హక్కుల కోసం పోరాడిన మహానేత అంబేద్కర్ అన్నారు. ఉన్నత చదువులతో ప్రతి ఒక్కరూ ఎదగాలన్నది అంబేద్కర్ ఆశయం అన్నారు.ప్రజలందరూ బాగుపడాలి, ప్రతి వర్గానికి అవకాశాలు రావాలని, చదువుల్లో, ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో అందరికీ సమాన అవకాశాలు రావాలని రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు .ఇపుడు ఈ రాష్ట్రంలో వారు రచించిన రాజ్యాంగం అమలు కావడం లేదు వేరే రాజ్యంగం అమలు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, బిల్లు చెంచురామయ్య, గుండాల లీలావతి, గుండాల బారతి, ఎండి.అబ్దుల్ రహీమ్ ,ఏసుపాక పెంచలయ్య, పల్లి కోటేశ్వరరావు, కుంచం మల్లికార్జున్, పిట్టి నాగరాజు, అమరయ్య నాయుడు, ఎస్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వైసీపీని తరిమి కొట్టడానికి ప్రజలు “సిద్ధం”

**- తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్**

**- వైసిపి నుండి 150 కుటుంబాలు తేదేపా లోకి చేరిక**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** అవినీతి, అక్రమ పాలనతో నిండిపోయిన వైసిపి ప్రభుత్వాన్ని తరిమి కొట్టడానికి ప్రజలు అంతా సిద్దంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం గూడూరు మండలం కొమ్మనేటూరు మాజీ సర్పంచ్ మాతంగి పొండయ్య ఆధ్వర్యంలో 150 కుటుంబాల వైసిపి వారిని గూడూరు పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం వారి సదరంగా ఆహ్వానించి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీ లోకి



ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డిని ఎప్పుడు గద్దె దించి రాష్ట్రాన్ని బాగుచేసుకుందామా అని ప్రజలు చూస్తున్నారని అన్నారు. రాబోయే టీడీపీ జనసేన బీజేపీఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఎన్నికలను ఏర్పాటు చేసింది, రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపిస్తుంది. రాష్ట్ర ప్రజల టిడిపి జనసేన , బిజెపి కూటమికి అండగా నిలబడాలని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాని తరిమి కొట్టడం ఖాయమని రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభ్యర్థి వైసిపి నుండి వార్డు మెంబర్లు చాట్ల మస్తాన్, నల్లి వెంకటరమణమ్మ, మాజీ వార్డు మెంబర్ పట్టపు చిన అంకయ్య , ఓజిలి సుబ్బారాయుడు, శ్రీపతి తిరుపతి, పరుశురాం, సుధాకర్, పెంచలయ్య, రమణయ్య, వినోద్, నాగయ్య ,శ్రీను, వెంకటసుబ్బయ్య, మునిరత్నం, రామ్మోహన్, సుబ్బమ్మ, శ్రావణి, కోటమ్మ, చెంచమ్మ, పూజిత తదితరులను కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు, సురేష్ రెడ్డి, ముమ్మడి అమరేంద్ర, మల్లికార్జున్ నాయుడు, గుండాల లీలావతి, పిట్టి నాగరాజు, దామోదర్, వీర రాఘవులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఫుడ్ బిజినెస్‌లోకి రకుల్ ప్రీత్ సింగ్ ఎంట్రీ.?

టాలీవుడ్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చి సూపర్ బ్రేక్ అందుకుంది. ఆ తర్వాత తారక్, రాంచరణ్, మహేశ్ బాబు, రవితేజ లాంటి స్టార్ హీరోలతో నటించి వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఈ భామ ప్రస్తుతం హిందీ ప్రాజెక్టులపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. రకుల్ రీసెంట్‌గా యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ జాకీభగ్నానీ (బాయ్ ఫ్రెండ్)తో వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టిందని తెలిసిందే. ఈ ఇద్దరూ గోవాలో జరిగిన వెడ్డింగ్ ఈవెంట్‌తో ఒక్కటయ్యారు. అయితే రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా ఫుడ్ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే రకుల్ ఫిట్‌నెస్ వ్యాపారంలో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్, వైజాగ్‌లలో F-45 పేరుతో జిమ్‌లను ఏర్పాటు చేసింది. చాలా మంది స్టార్ హీరోలు ఈ జిమ్‌లకు వెలుతుంటారు. మరోవైపు వెల్ బీయింగ్ న్యూట్రిషన్, వెల్ నెస్ న్యూట్రిషన్ బ్రాండ్స్‌లో రకుల్‌కు పార్ట్‌నర్‌షిప్ ఉంది. అయితే ఇవికాకుండా నేరుగా ఫుడ్ బిజినెస్‌లోకి రకుల్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. హైదరాబాద్‌లో 'ఆరంభం' పేరుతో ఓ వెజ్ రెస్టారెంట్‌ను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. మాదాపూర్‌లో ఈ నెల 16న ఈ రెస్టారెంట్ ఓపెన్ కానున్నట్లు సమాచారం. ఇందులో మిల్లెట్స్‌తో చేసిన వంటకాలు లభించనున్నాయి. దీనిపై రకుల్ క్లారిటీ ఇవ్వవలసి ఉంది.

# హైదరాబాద్‌కు మహేశ్‌బాబు.. త్వరలోనే షూటింగ్ మూడ్‌లోకి..!



ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌తో బిజీగా ఉండే టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు టైం దొరికినప్పుడల్లా కుటుంబంతో కలిసి టూర్ వేస్తాడని తెలిసిందే. సినిమా షూటింగ్‌కు గ్యాప్ వచ్చినా.. లేదంటే సినిమా విడుదలైన తర్వాత అయినా వెకేషన్‌కు వెళ్లొస్తుంటాడు. ఇటీవలే తన ఫ్యామిలీతో కలిసి యూరప్ ట్రిప్ వేసిన మహేశ్ బాబు తిరిగి హెూంటౌన్ హైదరాబాద్‌కు వచ్చేశాడన్న వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇవాళ ఉదయం ఎయిర్‌పోర్టులో మహేశ్ అండ్ ఫ్యామిలీ ప్రత్యక్షమైన విజువల్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ట్రిప్ తర్వాత మహేశ్ బాబు రెట్టించిన ఉత్సాహంతో కొత్త సినిమా షూట్‌లో జాయిన్ కాబోతున్నాడట. ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలుసు కదా.. ఎస్ ఎస్ రాజమౌళి కాంబోలో వస్తున్న ఎస్ఎస్ఎంబీ 29 తాజా టాక్ ప్రకారం ఒకటి లేదా రెండు రోజుల్లోనే జక్కన్న టీంతో జాయిన్ అవ్వబోతున్నాడని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇదే నిజమైతే సూపర్ స్టార్ అభిమానులకు ఇక పండగే అని చెప్పొచ్చు.ఎస్ఎస్ఎంబీ 29కి సంబంధించి జక్కన్న ఇప్పటికే మహేశ్ బాబుకు కొన్ని లుక్ టెస్టులు చేశారని వార్తలు వచ్చాయి. తాజాగా మహేశ్ బాబుకు మరికొన్ని లుక్ టెస్టులు చేయాలని భావిస్తుందట జక్కన్న టీం. ఎస్ఎస్ఎంబీ 29 ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా కొనసాగుతుండగా.. త్వరలోనే మరిన్ని వివరాలపై క్లారిటీ ఇవ్వనున్నారని తెలుస్తోంది. యాక్షన్ డ్రామా నేపథ్యంలో గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రాబోతున్న ఈ మూవీలో పాపులర్ హాలీవుడ్ యాక్టర్‌తోపాటు వరల్డ్‌వైడ్‌గా ఉన్న స్టార్ యాక్టర్లు నటించబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ సినిమా కోసం జక్కన్న టీం రామోజీఫిలిం సిటీలో ఏకంగా రూ.100 కోట్ల ఖర్చుతో భారీ సెట్ వేసినట్టు ఇప్పటికే నెట్టింట అప్‌డేట్స్ చక్కర్లు కొడుతున్నాయి.

## రాశీఖన్నా తమన్నా

# అందాల విందు..

### – బాక్ నుంచి పంచుకో సాంగ్



కోలీవుడ్ నుంచి త్వరలో థియేటర్లలో సందడి చేయబోతున్న ప్రాజెక్ట్ అరణ్మనై 4 . హార్రర్ కామెడీ జోనర్‌లో పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ సుందర్ ఎ స్వీయదర్శకత్వంలో హీరోగా వస్తోంది. హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీ తెలుగులో బాక్ టైటిల్‌తో విడుదలవుతున్న విషయం తెలిసిందే. ఈ నెల 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా మారిపోయింది టీం.ఇందులో భాగంగా మేకర్స్ పంచుకో సాంగ్‌ను లాంఛ్ చేశారు. రాశీఖన్నా, తమన్నా మధ్య కలర్‌ఫుల్‌గా సాగే ఈ పాట.. ఇద్దరు భామల అందాల కనువిందుతో ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందివ్వడం ఖాయమని అర్థమవుతోంది. అరణ్మనై ఫ్రాంచైజీలో వస్తోన్న ఈ చిత్రంలో తమన్నా, రాశీఖన్నా ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు.మేకర్స్ ఇప్పటికే సుందర్ సి, తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్లను లాంఛ్ చేసి తెలుగు ప్రమోషన్స్ మొదలుపెట్టారు. తమన్నా సంప్రదాయ చీరకట్టులో చేతిలో హారతి పట్టుకొని ఉన్న శివాని లుక్ ఆకట్టుకుంది. ఇక సుందర్ సి ఇందులో శివశంకర్‌గా కనిపించబోతున్నాడు. స్పైన్ ఛిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఆద్యంతం సినిమా సాగనున్నట్టు ఇప్పటివరకు రిలీజ్ చేసిన పోస్టర్లు చెబుతున్నాయి.ఈ చిత్రంలో వెన్నెల కిశోర్, శ్రీనివాసరెడ్డి, ఢిల్లీ గణేశ్, కోవై సరళ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. హిప్ హాప్ తమిఝా మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని Avni Cinemax, Benzz Media సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఇప్పటికే లాంఛ్ చేసిన అరణ్మనై 4 ఫస్ట్ లుక్ పోస్టర్‌లో.. తల్లి తన కుమారుడు, కూతురును ఓ ఇంట్లోకి తీసుకెళు_న్న లుక్ సినిమాపై అంచనాలు పెంచుతోంది.

## విజయ్ 'గోట్' ఫస్ట్ సింగిల్

# లాంఛ్ టైం ఫిక్స్..!




తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్. ఈ సినిమాకు వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తుండగా.. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇక రీసెంట్‌గా సినిమా తేదీని కూడా అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ సినిమాను సెప్టెంబర్ సెప్టెంబర్ 05న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. అయితే తాజాగా మూవీ నుంచి మ్యూజికల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ విజిల్ పోడు అనే సాంగ్‌ను ఈ రోజు సాయంత్రం 6 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు.

## ధనుష్ 'రాయన్' ఫస్ట్ సింగిల్

# అనౌన్స్‌మెంట్ వచ్చేసింది.!

కోలీవుడ్ నటుడు ధనుష్ ప్రస్తుతం వరుస సినిమాలతో లైన్‌లో పెడుతున్నాడు. ఇప్పటికే ఈ ఏడాది సంక్రాంతికి 'కెప్టెన్ మిల్లర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకున్న ఈ హీరో ప్రస్తుతం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేరా అనే సినిమా చేస్తున్నాడు. ఇక ఈ సినిమా అనంతరం ధనుష్ తన 50వ సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. ధనుష్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా పేరు రాయన్ ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా.. మటన్ కొట్టు రాయన్‌గా ధనుష్ లుక్ వైరల్ అయ్యింది. ఇక ఇదే పోస్టర్‌లో సందీప్ కిషన్‌తో పాటు కాళిదాస్ జయరాం కూడా ఉన్నారు.అయితే ఈ సినిమా విడుదల తేదీ ఫిక్స్ చేసుకున్న విషయం తెలిసిందే. జూన్ 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. తాజాగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్‌ను త్వరలోనే విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఎ. ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రంలో అపర్ణ బాలమురళి, విష్ణువిశాల్, దుషారా విజయన్, సెల్వ రాఘవన్, ఎస్‌జే సూర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# గెట్ రెడీ ప్రభాస్ ఫ్యాన్స్.. సలార్ వచ్చేస్తున్నాడు..!

థియేటర్లను షేక్ చేసిన సలార్ డిజిటల్ ప్లాట్‌ఫాంలోనూ తన రేంజ్ ఏంటో చూపిస్తోంది. తాజాగా ఈ రెండు ప్లాట్‌ఫాంలలో సినిమా చూడని వారి కోసం గెట్ రెడీ అంటున్నాడు ప్రభాస్. సలార్ ఫైనల్‌గా టీవీల్లో సందడి చేయబోతుంది. సలార్ ఒరిజినల్ తెలుగు వెర్షన్ ఏప్రిల్ 21న స్టార్ మాలో సాయంత్రం 05:30 గంటల నుంచి ప్రీమియర్ కానుంది. ఇంకేంటి సలార్‌ను కుటుంసమేతంగా చూసేయండి మరి. సలార్ పార్టు 1 ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ నెట్‌ఫ్లిక్స్, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్లలో సక్సెస్‌ఫుల్‌గా స్ట్రీమింగ్ అవుతోంది. నెట్‌ఫ్లిక్స్ ఇండియాలో కూడా సలార్ హవా కొనసాగించింది. నెట్‌ఫ్లిక్స్ ఇండియా చార్ట్స్‌లో సలార్ పార్టు 1 అత్యధిక వ్యూయర్‌షిప్‌తో నంబర్ 1 స్థానంలో నిలిచింది. తెలుగు, తమిళ్ వెర్షన్స్ టాప్ 2 స్థానాల్లో నిలువగా.. కన్నడ, మలయాళ వెర్షన్లు 5వ, 7వ స్థానంలో నిలిచినట్టు ఇప్పటికే అప్‌డేట్స్ వచ్చాయి. సలార్ నెట్‌ఫ్లిక్స్ టాప్ 10 గ్లోబల్ చార్ట్స్ (నాన్ ఇంగ్లీష్ కేటగిరి)లో మూడో స్థానంలో నిలవడం మరో విశేషం. ఓటీటీలో విడుదలైన తొలి వారంలోనే వరల్డ్‌వైడ్‌గా ఈ రేంజ్‌లో పాపులారిటీ అందుకున్న తెలుగు సినిమాగా టాప్‌లో నిలిచింది. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. జగపతి బాబు, మాలీవుడ్ స్టార్ హీరో పృథ్విరాజ్ సుకుమారన్, బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్విరాజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. హెూంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ తెరకెక్కించిన ఈ చిత్రానికి రవి బస్రూర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.



## రాఘవా లారెన్స్‌తో లోకేశ్ కనగరాజ్ సినిమా..

# క్రేజీ అప్‌డేట్ వివరాలివే

సినిమాలెన్ని చేశామన్నది కాదు.. హిట్టు కొట్టామా.. లేదా అన్నదే పాయింట్ అంటున్న స్టార్ డైరెక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఖైదీ, విక్రమ్, మాస్టర్ లాంటి సినిమాలతో బాక్సాఫీస్ వద్ద ట్రెండ్ క్రియేట్ చేసిన ఈ స్టార్ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు భారీగానే ఉంటాయి. ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్‌తో తలైవా 171 ప్రాజెక్టును తెరకెక్కిస్తున్నాడని తెలిసిందే.తాజాగా మరో సినిమాకు సంబంధించిన అప్డేట్ అందించి మూవీ లవర్స్‌లో జోష్ నింపుతున్నాడు. అయితే ఈ సారి మాత్రం సినిమాను డైరెక్ట్ చేయడం లేదు.. నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాఘవా లారెన్స్ హీరోగా సినిమాను తెరకెక్కిస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తున్న ఈ చిత్రాన్ని బక్యరాజ్ కన్నన్ (రెమో) డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ చిత్రానికి లోకేశ్ కనగరాజ్ కథనందిస్తుండటం విశేషం.తాజా టాక్ ప్రకారం ఈ చిత్రంలో హీరోయిన్ ఉండదట. లోకేశ్ కనగరాజ్ ఇప్పటికే కార్తీతో తెరకెక్కించిన ఖైదీలో కూడా హీరోయిన్ ఉండదని తెలిసిందే. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపించింది. ఇక ఈ సారి కూడా లారెన్స్ సినిమాకు ఇదే ఫార్ములాను రిపీట్ చేస్తూ హిట్టు కొట్టాలని చూస్తున్నాడేమోనని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.



# కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులే దిక్కా

- పార్టీలు మారితే నేతల రాతలు మారుతాయా..?
- బిఆర్ఎస్ పార్టీలో గెలవమనుకున్నోళ్లు ఇతర పార్టీలో చేరితే గెలుస్తారా..?
- కష్ట కాలంలో పార్టీల జెండాలు మోసిన కార్యకర్తలకు, నాయకులకు పోటీ చేసే అవకాశం ఎప్పటికీ రాదా..?
- కుల, డబ్బుతో కూడుకున్న రాజకీయాలే పార్టీ నాయకులకు కావాలా..?

హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్) బిఆర్ఎస్ పార్టీలో పార్లమెంటు, అసెంబ్లీ సభ్యులుగా పోటీ చేసి బిఆర్ఎస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన రాజకీయ నాయకులు అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకపోయేసరికి పక్క పార్టీల వైపు నాయకులు చూసి పక్క పార్టీల కండువాళ్ళు కప్పుకొని ఎన్ని రోజులు పార్టీల గురించి కష్టపడ్డ కార్యకర్తలను కాదని పక్క పార్టీల నుంచి వచ్చిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీలు పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ కేటాయించడం ఎంతవరకు న్యాయమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కష్టకాలంలో పార్టీల జెండాలు మోసిన పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్నికలు వచ్చేసరికి ఎన్నికల్లో పోటీ చేసి అర్హత మాకు ఉండదా.? అధికారంలో కాంగ్రెస్ పార్టీ రాకపోతే కాంగ్రెస్ పార్టీలో కి బిఆర్ఎస్ పార్టీ నాయకులు వచ్చి చేరేవారా.? అధికారమే వీరికి ముఖ్యమా.? ప్రజాసేవ అంటే అధికారం ఉంటేనే ప్రజలకు సేవ చేయడమా.? అధికారం లేకుంటే ఎన్ని కోట్ల డబ్బున్న వీరి మాట అధికారులు కార్యకర్తలు వినరా.? ఒక్కసారి ఎమ్మెల్యేగా, పార్లమెంట్ సభ్యుడిగా, పోటీ చేసిన తర్వాత ఓడిపోయిన వీరి మాటకు విలువ ఉండదా.? పార్టీలు మారి నాయకులు రాజకీయ విలువలకు వినోదకాలిస్తున్నారు అసలు నాయకులు అంటేనే సిగ్గేస్తుందన్న వాదన వినిపిస్తోంది.బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకపోయేసరికి కాంగ్రెస్, బిజెపి పార్టీలవైపు గత పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందిన నాయకులు బిఆర్ఎస్ పార్టీని కాదని, పక్క పార్టీలోకి వెళ్లి కండవాలు మార్చుకొని పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నాయకులను ప్రజలు ఎలా ఆదరిస్తారని, కాంగ్రెస్ బిజెపి పార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. కష్టకాలంలో పార్టీల జెండాలు మోసి పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసిన నాయకులకు కార్యకర్తలకు కాదని పారాషూట్ లో వచ్చిన నాయకులకు కండువాలు కప్పి పార్లమెంట్ టికెట్లు ఇవ్వడం అంటే డబ్బుంటే ఏ పార్టీలో నుంచి అయినా టికెట్ తెచ్చుకోవచ్చని అర్థమవుతుందని కష్టపడే నాయకుడికి జెండా మోసే నాయకుడికి పార్టీలో విలువ ఉంటలేదని, జేజేలు కొట్టి, పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన నాయకులకు కాదని పక్క పార్టీలో నుంచి వచ్చిన నాయకులకు పెద్దపీట వేస్తుంటే ఇంత కాలం కష్టపడ్డ నాయకులకు పక్కన పెడుతుంటే కార్యకర్తలు ఏమనుకోవాలని రాబోయే ఎన్నికల్లో కార్యకర్తల బలం ఏమిటో కార్యకర్తలు లేకుంటే నాయకులు ఎలా ఉంటారో, రాజకీయాల్లో డబ్బు ముఖ్యం కాదని కార్యకర్తల బలమే ముఖ్యమని, ఇతర పార్టీలో నుంచి వచ్చిన నాయకులకు కాంగ్రెస్ బిజెపి నాయకులు టికెట్ ఇచ్చినంత మాత్రాన కార్యకర్తలు, ప్రజలు వారికి ఓటు వేస్తారా.? పక్క పార్టీలో ఉండి పార్టీలపై విమర్శలు చేసి ఈరోజు సిగ్గులేకుండా నవ్వుకుంటూ వచ్చి పార్టీల కండువాలు మార్చుకున్నంత మాత్రాన పార్టీని విమర్శించిన నాయకులను, ఎలా మర్చిపోతామని కష్ట కాలంలో పార్టీని ముందుండి నడిపిన కార్యకర్తలను ఒక్కొక్క నాయకుడు అన్న మాటలు గుర్తుకు రావా.? అని ప్రశ్నిస్తున్నారు.బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఐదుగురికి టికెట్ ఇవ్వడం అంటే కాంగ్రెస్ పార్టీలో నాయకులు లేరా అని ప్రశ్నిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరిన 6 మంది నాయకులకు పార్లమెంటు ఎన్నికల్లో టికెట్ ఇచ్చిందంటే బిజెపి పార్టీ జెండా మోసిన కార్యకర్తలు నాయకులు గుర్తులేదా అని ప్రశ్నిస్తున్నారు.

## ఊసరవెల్లిలా పార్టీలు మారుతున్న నాయకులు

ఊసరవెల్లిలా రాజకీయ కండువాలు మార్చే నాయకులకు ప్రజలు బుద్ధి చెబుతారని, అధికారం ఎక్కడుంటే అక్కడ ప్రజాసేవ పేరుతో పార్టీలు మారడం సిగ్గుచేటని అధికారం ఉన్న లేకున్నా, ప్రజల్లో ఉండే నాయకుడే నిజమైన నాయకుడని, వారి దందాలను కాపాడుకోవడానికి అధికార పార్టీలోకి నాయకులు చేరుతున్నారు. ఆ పార్టీలో గెలవని నాయకులు ఈ పార్టీలో ఎలా గెలుస్తారని వీరికి టికెట్ ఇస్తున్న బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలోచించాలని, జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులను ఓడిస్తామని ప్రజల ఆలోచన. ఇప్పటికైనా పార్టీల అధినాయకత్వం పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేస్తున్న నాయకులకు కార్యకర్తలకు తగిన స్థానం కల్పించాలని లేదంటే కార్యకర్తల బలమేందో నాయకుల బలమేందో చూపిస్తామని, కాంగ్రెస్ బిజెపి నాయకులకు కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు. పార్టీ జెండాలు మూసి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన నాయకులకు పార్టీ టికెట్లు ఇవ్వండి, అధికారం కోసం వారి ఆస్తులను కాపాడుకోవడం కోసం అధికారంలో ఉండే పార్టీలో చేరే నాయకులకు టికెట్ ఇవ్వకండి. పార్టీలకు నాయకులు గొప్ప కాదని కార్యకర్తల బలం లేనిది ఏ పార్టీలో నాయకులు ఎదగరని ఇప్పటికైన కాంగ్రెస్, బిజెపి, పార్టీలో చేరిన పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులను మార్చాలని కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ, నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అధినాయకత్వం పార్టీలో చేర్చుకున్నంత మాత్రాన కిందిస్థాయి నాయకులు వారికి ఓట్లు ఎలా ఇస్తారని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నారు.

### పార్టీలు మారిన నాయకులు

**బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు:**

దానం నాగేందర్: సికింద్రాబాద్
కడియం కావ్య: వరంగల్
నీలం మధు: మెదక్
పట్నం సునీత మహేందర్ రెడ్డి: మల్కాజిగిరి
రంజిత్ రెడ్డి: మేడ్చల్

**బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో చేరిన వారు:**

నాగేష్: అదిలాబాద్
బీబీ పాటిల్: జహీరాబాద్
సీతారాం నాయక్: మహబూబాబాద్
శానంపూడి సైదిరెడ్డి: నల్లగొండ
ఆరూరి రమేష్: వరంగల్
పోతుగంటి భరత్: నాగర్ కర్నూల్

## హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్):** హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సుమారు రెండున్నర కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. శంషాబాద్ నుంచి గండిగూడ, చెర్లగూడ వరకు వాహనాలు నిలిచిపోయాయి. నేషనల్ హైవేపై వాహనం బోల్తాపడటంతోవాహన రాకపోకలు నిలిచిపోయాయి. గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్రమమబద్ధీరించేందుకు చర్యలు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మాల్దీవుల్లో కొనసాగుతున్న భారత దళాల ఉపసంహారణ



**న్యూఢిల్లీ( ప్రశ్న న్యూస్)** గత కొంతకాలంగా మాల్దీవులు, భారత్ మధ్య సంబంధాలు ఏమంత సజావుగా లేవు. గత నవంబరులో మాల్దీవుల అధ్యక్షుడిగా మహ్మద్ ముయిజ్జు బాధ్యతలు చేపట్టాక... మాల్దీవుల ప్రభుత్వం భారత వ్యతిరేక గళం వినిపించడం మొదలుపెట్టింది. సుహృద్భావ చర్యల కింద మాల్దీవుల్లో గత కొన్నాళ్లుగా భారత సైన్యం కార్యకలాపాలు నిర్వహిస్తోంది. మాల్దీవులకు బహుమతిగా ఇచ్చిన హెలికాప్టర్లను భారత సైన్యమే నిర్వహిస్తోంది. అయితే, మాల్దీవుల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మహ్మద్ ముయిజ్జు భారత సైన్యం తమ దేశానికి వదలి వెళ్లిపోవాలంటూ డెడ్ లైన్ (మార్చి 15) విధించారు. ఈ నేపథ్యంలో, భారత్... మాల్దీవుల గడ్డపై ఉన్న తన సైన్యాన్ని దశలవారీగా ఉపసంహరిస్తోంది. ఇప్పటికే ఒక విడత భారత సైనికుల బృందం మాల్దీవుల నుంచి వచ్చేసింది. ఏప్రిల్ 9న రెండో విడతలో మరికొందరు భారత సైనికులు వెనక్కి వచ్చేశారు. వీరిలో హెలికాప్టర్ నిర్వహణ సిబ్బంది ఉన్నారని మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు వెల్లడించారు. ఇక ఒక బృందం మాత్రమే మాల్దీవుల్లో మిగిలుందని, ఆ బృందం కూడా మే 10వ తేదీ లోపు వెళ్లిపోతుందని వివరించారు. ఓ కార్యక్రమంలో ముయిజ్జు మాట్లాడుతూ, మాల్దీవుల మాజీ అధ్యక్షుడు ఇబ్రహీం మహ్మద్ సోలి పదవిలో ఉన్నప్పుడు ఓ విదేశీ రాయబారి ఆదేశాలకు లోబడి పాలన సాగించాడని విమర్శించారు. భారత్ ను ఉద్దేశించే ముయిజ్జు ఈ వ్యాఖ్యలు చేసినట్టుగా తెలుస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మాల్దీవులు ఇటీవల కాలంలో చైనాకు దగ్గరవుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. చైనా అండ చూసుకునే మాల్దీవులు సార్వభౌమత్వం పేరిట భారత్ ను ధిక్కరిస్తోందని రక్షణ రంగ నిపుణులు అంటున్నారు. ఇటీవల లక్షద్వీప్ రగడతో మాల్దీవుల నేతల వైఖరి బట్టబయలైంది.

# నందిత తప్పులు.. నివేదితకు తిప్పలు

### - రూ.1.46 కోట్ల 'డబుల్' సెగ

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఒకవైపు కాళేశ్వరం, విద్యుత్ ఒప్పందాల్లో అక్రమాలు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, లిక్కర్ స్కాంలో కవిత జైలుకు వెళ్లడం వంటివి ఆ పార్టీని ఇబ్బంది పెడుతున్నాయి. మరోవైపు గులాబీ పార్టీలో ఉండి పదేళ్లు వివిధ పదవులు అనుభవించిన వారు అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కూడా పార్టీ మారుతున్నారు. ఈ క్రమంలో పార్టీ అధినేత కేసీఆర్‌కు, ఆ పార్టీ కంటోన్మెంట్ అభ్యర్థి నివేదితకు డబుల్ సెగ తగిలింది. నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల ఇవ్వడం లేదని కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద ఇల్లు కేటాయించాలని ఆందోళన చేశారు. ఇక నివేదిత ఇంటి వద్ద డబుల్ బెడ్‌రూం పేరుతో తమ నుంచి వసూరు చేసిన డబ్బులు ఇవ్వాలని బాధితులు ఆందోళనకు దిగారు. దీంతో నివేదిత నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్‌కు చెందిన నేతలు, సాయన్న అనుచరులుగా ముద్ర పడిన వారే డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం ఆందోళన చేయడం సంచలనంగా మారింది.

### - రూ.1.46 కోట్లు వసూలు..

నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని పేరుత దివంగగత ఎమ్మెల్యేలు సాయన్న, ఆయన కుమార్తె లాస్య నందిత, ప్రస్తుత బీఆర్ఎస్ అభ్యర్థిథ నివేదిత నియోజకవర్గంలోని ప్రజల నుంచి రూ.1.46 కోట్లు వసూలుచేసినట్లు బీఆర్ఎస్ లీడర్ సదానంద్‌గౌడ్ తెలిపారు. నియోజకవరలోని 30 మంది నుంచి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు తీసుకున్నారని ఆరోపించారు. ఇండ్ల కోసం ఒత్తిడి చేయగా గతేడాది రూ.12 లక్షలు తిరిగి ఇచ్చారని తెలిపారు. మిగతా రూ.1.34 కోట్లు ఇవ్వాలని ఇంటి చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వసూలు చేసిన డబ్బులు ఇవ్వకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### - లాస్యనందిత ఆడియో వైరల్..

ఇదిలా ఉండగా బీఆర్ఎస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీలో భారీగా అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. అర్హులైన ప్రతీ పేదవాడికి పైరవీలు లేకుండా డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని చెప్పిన మాజీ సీఎం కేసీఆర్ మాటలకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఘటనలకు చాలా తేడా ఉంది. నాటి అధికార పార్టీ నేతలే ఇళ్ల పంపిణీ కోసం అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. ఈ క్రమంలో దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత వసూళ్ల దందాకు చెందిన ఆడియో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైరల్‌గా మారింది. ఆ ఆడియో దివంగత ఎమ్మెల్యే లాస్య నందితది అని తేలింది. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కోసం ఓ వ్యక్తి నుంచి రూ.5 లక్షలు డబ్బులు తీసుకున్నట్టు ఈ ఆడియో ద్వారా తెలిసింది. ఇళ్లు ఇవ్వకపోగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో ఈ వివాదం జరిగింది.



### - వీడియోలో ఇలా..

ఇక వైరల్ అయిన వీడియోలో లాస్య నందిత తన తండ్రి సాయన్న పదవిని అడ్డు పెట్టుకుని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఉంది. లాస్య నందిత రూ.5 లక్షలు తీసుకున్నట్లు వీడియోలో అంగీకరించింది. అయితే డబుల్ బెడ్ రూమ్ ఇంటిని ఇప్పించలేనందున వడ్డీ రూ.3 లక్షలు కలిపి రూ.8 లక్షలు ఇవ్వాలని బాధితుడు లాస్యనందితను డిమాండ్ చేయడం వీడియోలో ఉంది.

వడ్డీ ఎలా ఇస్తానని లాస్య అతనితో వాదించింది. ఇదిలా ఉండగా తాజాగా సాయన్న రెండో కుమార్తె నివేదిత కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో డబ్బులు వసూలు చేసినట్లు పలువురు ఆరోపించడం సంచలనంగా మారింది.



# కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

### - మున్సిపల్‌శాఖ ఉన్నతాధికారి కీలక ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్లో నీటి కొరత సృష్టించేలా వ్యవహరిస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ వార్నింగ్ ఇచ్చారు. సిటీలో నీటి సరఫరాలో కొందరు ఉద్యోగులే కావాలని ఆటంకాలు సృష్టిస్తున్నారనే ప్రచారంపై ఆయన సీరియస్‌గా స్పందించారు. సెక్షన్ల వారీగా నీటి సరఫరా, ట్యాంకర్ల బుకింగ్స్, డెలివరీ, లైన్ మెన్ల పనితీరు వంటి అంశాలపై వాటర్ బోర్డు ఉన్నాతాధికారులతో చర్చించారు. ప్రతి మేనేజర్, జనరల్ మేనేజర్, సీజీఎంలు క్షేత్రస్థాయిలో లైన్ మెన్ల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని దానకిశోర్ ఆదేశించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో నీటి సరఫరా చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ముగ్గురు లైన్‌మెన్లను సస్పెండ్ చేసినట్టు వాటర్ బోర్డ్ ఎండీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. మరో ఏడుగురికి షోకాజ్ నోటీసులు ఇచ్చామని చెప్పారు.

సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను ప్రజలు నమ్మొద్దని కోరారు. రోజుకు 7 వేల ట్యాంకర్ల నీటిని అందిస్తున్నామని వెల్లడించారు. సిటీలో 30 వేల ఇండ్ల నుంచే వాటర్ ట్యాంకర్ బుకింగ్స్ వస్తున్నాయని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాలో అవాంతరాలు రావొద్దని, ట్యాంకర్ల కొరత కూడా లేకుండా చూడాలని అధికారులకు దానకిశోర్ సూచించారు. భవిష్యత్ అవసరాల మేరకు నీటిని శుద్ధి చేసేందుకు మీరాలం, ఆసిఫ్ నగర్ ఫిల్టర్ బెడ్స్ వంద శాతం పని చేసేలా మరమ్మతులు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ట్యాంకర్ డెలివరీ సమయం తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డెలివరీ టైమ్‌ను 12 గంటలకు తగ్గించాలన్నారు. 750 ట్యాంకర్లతో పాటు అదనంగా 5 కేఎల్ సామర్థ్యం కలిగిన వంద ట్యాంకర్లను సమకూర్చుకుంటున్నట్లు తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588